# వైఎస్ఆర్-అన్నమయ్య



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



శనివారం 29 మార్చి 2025


## ఉద్యాన పంట రైతులను ఆదుకోండి

### వ్యవసాయ శాఖ మంత్రికి ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి వినతి

**పులివెందుల,మార్చి 28, ప్రభాత వార్త:**



ఈనెల 22వ తేదీ రాత్రి గాలివానకు ఉద్యాన పంటలైన అరటి, బొప్పాయ తో పాటు తమలపాకు పంటలు చేతికి వచ్చే సమయంలో నష్టం జరిగిందని, ఆ రైతులను ఆదుకోవాలని వ్యవసాయ శాఖ, మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ అభివృద్ధి మంత్రి అచ్చం నాయుడుకు శాసనమండలి సభ్యుడు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వినతి పత్రం అందించారు. శుక్రవారం అమరావతిలోని సచివాలయంలో ఆయనను కలిసి పులివెందుల నియోజకవర్గంలో నష్టపోయిన రైతులు వివరాలను తెలియజేసి న్యాయం చేయాలని కోరారు.

## జాతీయ స్థాయి వుడ్ బాల్ పోటీల్లో రన్నర్ అప్‌గా జ్ఞానాంబిక కళాశాల జట్టు

**మదనపల్లి క్రైమ్, మార్చి 28 ప్రభాతవార్త.**



నాగపూర్‌లో జరిగిన జాతీయ సీనియర్, జూనియర్ వుడ్ బాల్ పోటీల్లో శ్రీ జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారు. 28 రాష్ట్రాల జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో జ్ఞానాంబిక కళాశాల విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించి రన్నరప్‌గా నిలిచారు. మహారాష్ట్ర జట్టు విజేతగా నిలిచింది. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రాటకొండ గురుప్రసాద్ మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన నలుగురు పురుషులు, నలుగురు మహిళలు రాష్ట్ర జట్టుకు ఎంపిక కావడం గర్వకారణమన్నారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రిన్సిపాల్ రమాదేవి, పీడీలు శరత్ నాయక్, జగదీష్ లు అభినందించారు.

## పవిత్ర రంజాన్ మాసంలో

# ప్రతి ఒక్కరికి మంచి జరగాలి

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మత సామరస్యానికి ప్రతీక రంజాన్, జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి





**రాయచోటి మార్చి 28 ప్రభాత వార్త**

పవిత్ర రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం రాయచోటి పట్టణంలోని ఫ్రూట్స్ మండీల ఆవరణంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సర్వమతాల సారాంశం ఒక్కటేనని, ఉపవాస దీక్షలు, ఆరాధన ప్రార్థనలు, మానవత్వం వంటి సద్గుణాలను పెంపొందించడమే రంజాన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యమన్నారు. మైనార్టీ సోదరులు ఈ మాసాన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున నేడు ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదన్నారు. ముస్లిం సోదరులందరూ 30 రోజుల పాటు ఎంతో నిష్టగా ఉపవాసం ఉండి ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ప్రతి ఒక్కరూ అల్లా మన్ననలు పొందాలన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో రంజాన్ పవిత్రతను గుర్తించి అల్లా అనుసరించిన మార్గంలో నడవాలన్నారు. రాబోయే రోజులలో హిందూ, ముస్లిం సోదరులు కలిసి మెలిసి జీవించి అన్నమయ్య జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు వెళ్లేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో 30 రోజులుగా ముస్లిం సోదరులు ఎంతో భక్తి శ్రద్ధలతో ఉపవాసం ఉండి మూడు పూటలా నమాజ్ చేసుకోవడం ఎంతో గొప్ప విషయమన్నారు. ఈ రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని అల్లానప్రార్థిస్తున్నానన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విందుకు హాజరైన ప్రజా ప్రతినిధులు, అధికారులు, ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.





## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత

### మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**చిన్నమండెం, మార్చి 28 ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిన్నమండెం మండలం, బోరెడ్డి గారి పల్లెలోని తమ నివాసం నందు మంత్రి ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి మాట్లాడుతూ.... రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి అధికారులు, ప్రజా ప్రతినిధులు నిరంతరం ప్రజాసేవకే అంకితమై ప్రజల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వల్ల ప్రజలు పలు సమస్యలతో నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి నియోజకవర్గంలో ఆయా ఎమ్మెల్యేలు, మంత్రుల సమక్షంలో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించడం జరుగుతుందన్నారు. రాబోయే రోజులలో సమస్యల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ముందుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించి వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. కొన్ని సమస్యలను సంబంధిత అధికారులకు ఫోన్ చేసి అక్కడికక్కడే పరిష్కరించడం జరిగింది.

## సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలి

### కౌన్సిలింగ్ మీటింగ్ కౌన్సిలర్లు




**పులివెందుల,మార్చి 28,ప్రభాత వార్త:**

ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి పెట్టాలని కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లు అన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సాధారణ కౌన్సిల్ సమావేశం శుక్రవారం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సాధారణ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో నిత్యం ప్రజలకు ఉపయోగపడే సిసి రోడ్లు వాటర్ సప్లై కి సంబంధించి వర్కులను ఆమోదించడం జరిగినది. అనంతరం మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మున్సిపాలిటీలో నివసించే ప్రజలకు పన్నులు పెంచారని పెంచిన పన్నులను వెంటనే అమలు చేయడం దారుణమని అన్నారు. కౌన్సిల్ ఆమోదం లేకుండా చిన్న రంగాపురంలో ఉన్న సచివాలయాన్ని మరో చోటికి తరలించాలని చూస్తున్నారని అన్నారు. దీనికి మున్సిపల్ కమిషనర్ వివరణ ఇస్తూ సచివాలయం ప్రస్తుతం ఉన్న భవనంలోనే కొనసాగుతుందని అన్నారు. ఈ విషయంపై చిన్న రంగాపురం కౌన్సిలర్ మాట్లాడుతూ సచివాలయా నికి ఇచ్చిన ఇంటికి అగ్రిమెంట్ ప్రకారం ఇంకా రెండు సంవత్సరాలు గడువు ఉందని కావున దాంట్లోనే కొనసాగించకుండా వేరే బిల్డింగ్ పూర్తి చేశారని కమిషనర్ దీనిపై వివరణ ఇవ్వాలని కోరారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ చిన్న రంగాపురం సచివాలయం మార్పు చేయమని ఫిర్యాదు అందిందని అయితే దాన్ని మార్చలేదని వాటికి ఇంకా ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. కౌన్సిల్ లో ఉన్న సభ్యులందరూ ప్రధానంగా నీటి సమస్య వీధిలైట్ల సమస్య పూర్తిస్థాయిలో పరిష్కరించడం లేదని దానికి పూర్తిస్థాయిలో పరిష్కారం చూపాలని కోరారు. అదే విధంగా బ్రాహ్మణపల్లె కౌన్సిలర్ మూలిమహేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో రేషన్ షాపులో డీలర్లు ఇంటింటికి రేషన్ ఇచ్చే వాహనాలను వాడుకోకుండా ఆ వాహనాలకు బాడుగా ఆ డ్రైవర్ కి జీతాలు ఇస్తున్నారని అదే విధంగా రేషన్ షాప్ నందు రెండు రోజులు ఇచ్చేసి రేషన్ స్టాక్ అయిపోయాయని తెలుపుతూ డీలర్లు ప్రజలకు రేషన్ ఇవ్వకుండా ఉన్నారని అన్నారు. రేషన్ ఎందుకు తక్కువ వస్తున్నాయో ఏ అధికారిని అడిగిన పట్టించుకోవడంలేదని దీనిపై కౌన్సిల్ లో రేషన్ విషయంపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియజేస్తే తప్ప నేను ఇక్కడి నుండి కదిలేది లేదంటూ తెలిపారు. ఈ విషయంపై పులివెందుల మండల డిప్యూటీ తాసిల్దార్ సరైన వివరణ ఇవ్వకపోవడంతో విషయాన్ని చైర్మన్ ఆర్డీవో ను ఫోన్ ద్వారా సంప్రదించగా స్పందన లేకపోవడంతో మండల తహసీల్దార్ ని ఫోన్ ద్వారా వివరణ కోరగా ఏప్రిల్ నుండి వాహనాల ద్వారా ఇంటింటికి రేషన్ అందిస్తామని తెలియజేశారు. బ్రాహ్మణపల్లి రింగ్ రోడ్ నుండి ఊర్లోకి వీధిలైట్లు వేస్తే రాత్రులు స్కూల్ నుండి వచ్చే చిన్నపిల్లలకు ఒంటరిగా వచ్చే వ్యక్తులకు ఉపయోగంగా ఉంటుందని కౌన్సిలర్ కోరగా అది ప్రజల సమస్య కాదు అది వ్యక్తిగత సమస్య అంటూ డిఈ బదులు ఇచ్చారు దానికి మున్సిపల్ కమిషనర్ కలగజేసుకొని సాయంత్రం నేను వచ్చి పరిశీలించి లైట్లు వేయించేలా చూస్తానని కౌన్సిలర్ కు తెలపగా ఈ వివాదం సద్దుమణిగింది. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన సమస్యలు పరిష్కారం అవుతాయో లేదని కౌన్సిలర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## కెమెరాలకు చిక్కిన అరుదైన జంతువులు, జింక జాతికి చెందిన చింకార







**సిద్దవటం, మార్చి 28, ప్రభాతవార్త:**

సిద్దవటం రేంజ్‌లోని లంకమల అటవీ ప్రాంతంలోని కొండూరు బీటులో అరుదైన జంతువులు జింక జాతికి చెందిన చింకార అటవీ అధికారులు పెట్టిన కెమెరాలకు చిక్కాయని సిద్దవటం రేంజర్ బి.కళావతి తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటంలోని అటవీశాఖ కార్యాలయంలో శుక్రవారం రేంజర్ కళావతి మాట్లాడుతూ రాష్ట్ర పులుల గణనలో భాగంగా మార్చి 5వ తేదీన సిద్దవటం రేంజ్‌లోని 7 బీట్లలో 64 చోట్ల 128 కెమెరాలను ఏర్పాటు చేశామన్నారు. వీటిని ఈనెల 24వ తేదీన కెమెరాలలోని డేటాను సేకరించడం జరిగిందన్నారు. ఈ కెమెరాలలో అరుదైన జంతువు జింక జాతికి చెందిన చింకారతో పాటు చిరుత పులులు, ఎలుగుబంట్లు, నెమళ్లు, పునుగు పిల్లి, ముళ్ల పంది, కణితిలు, కొండ గొర్రెలు, మచ్చల జింక, అడవి కుక్కలు, అడవి పందులు, పలు రకాల పక్షులు ఇవన్నీ అటవీ ప్రాంతాల్లో అధికారులు పెట్టిన కెమెరాలకు చిక్కాయని రేంజర్ తెలిపారు. ఈ కెమెరాలను మరోసారి ఏప్రిల్ నెల 14వ తేదీన కెమెరాలోని డేటాను తీస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రేంజర్ కె.ఓబులేసు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ సురేష్‌బాబు బీటు అధికారులు, అసిస్టెంట్ బీట్ అధికారులు పాల్గొన్నారు.

## జంతు వేటగాడిని అదుపులోకి తీసుకున్న ఫారెస్ట్ అధికారులు

**చిట్వేలి, మార్చి 28, ప్రభాతవార్త:**

చిట్వేలి పుల్లంపేట రహదారి అంబుల వీరయ్య కనం వద్ద జంతువులను వేటాడుతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకుని రిమాండ్ కు పంపినట్లు చిట్వేలి రేంజ్ ఫారెస్ట్ అధికారి ధీరజ్ తెలిపారు. శుక్రవారం తాను మాట్లాడుతూ తమకు అందిన సమాచారంతో గురువారం రాత్రి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బీట్ ఆఫీసర్లతో కలిసి గస్తీ నిర్వహించరన్నారు. తిరుపతి జిల్లా,వెంకటగిరి మండలం, ధర్మచట్ల వారి పల్లె గ్రామం ఎస్టి కాలనీకి చెందిన బల్లోలు చంద్రమోహన్(25) తండ్రి నాగరాజు మరియు రైల్వే కోడూరు కు చెందిన పొంతగిరి గంగాధర్ (45) లు నాటు తుపాకితో అడవి జంతువుల వేటకు వచ్చారన్నారు.తుపాకి తో పాటు చంద్రమోహన్ ను అదుపులోకి తీసుకొని రిమాండ్ కు పంపామని;పారిపోయిన మొదటి ముద్దాయి పొంతగిరి గంగాధర్ కోసం ప్రత్యేక టీం ను ఏర్పాటు చేసి గాలిస్తున్నట్లు తెలిపారు.ఇందులో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు రమేష్, హరి, కరిముల్లా భాష లు పాల్గొన్నట్టు ఎఫ్ ఆర్ ఒ దీరజ్ తెలిపారు.

**చట్టాలను అతిక్రమిస్తే శిక్షార్హులు:**

జంతు సంరక్షణ చట్టం (1972) ప్రకారం జంతువులను వేటాడడం హింసించడం చట్టరీత్యా నేరమని ఆ చట్టాన్ని అతిక్రమించిన వారికి శిక్షలు తప్పవని ఎఫ్ఆర్ఓ ధీరజ్ అన్నారు. విలువైన ఎర్రచందనంతో పాటు,అన్ని రకాల పక్షులు, జంతువులు మన అభయారణ్యంలో ఉండడం గొప్ప విషయమని తెలిపారు. టైగర్ కారిడార్ జోన్ గా మన అడవికి గుర్తింపు ఉన్నదన్నారు. ఎండాకాలంలో నీటి కోసం అడవి జంతువులు గ్రామ సమీపాలకు, వ్యవసాయ పొలాలకు వస్తూ ఉంటాయని, వాటిని చంపడం హింసించడం నేరమన్నారు. అడవి జంతువులు తారసపడ్డప్పుడు అట్టి విషయాన్ని తమ దృష్టికి తెలపాలన్నారు.జీవ వైవిధ్యానికి కారణమయ్యే అడవులను జంతువులను సంరక్షించి భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎఫ్ఆర్ఓ తెలిపారు. రానున్న ఎండ కాలం దృష్ట్యా "అడవికి నిప్పు మానవాళికి ముప్పు" అను విషయాన్ని ప్రతి ఒక్కరూ గ్రహించాలని తెలిపారు. అవగాహన లేక ఆకతాయిలు చేసే ఇబ్బందులతో అడవులు అగ్నికి ఆహుతి అవుతున్నాయన్నారు. ప్రతిచోట కెమెరాల ఏర్పాటు ఉన్నదని,అట్టివారికి శిక్ష తప్పదన్నారు.వన్యప్రాణుల వేట వ్యాపారం నిర్వహించే వారి ఆస్తులను కూడా జప్తు చేసేందుకు వీలుగా 2006 లో వన్యప్రాణి సంరక్షణ చట్టాన్ని (1972) సవరించారని హెచ్చరించారు. అటవీ సంపద అక్రమ రవాణా, జంతువులు వేట పూర్తిగా నిషిద్ధమని,తమ అనుమతి లేకుండా అడవిలోకి వెళ్లడం కూడా నేరమవుతుందని, అందరి సహకారంతోనే అటవీ సంరక్షణ సాధ్యమవుతుందని ఎఫ్ ఆర్ ఒ ధీరజ్ తెలియపరిచారు.



## దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**పెండ్లిమర్రి, మార్చి 28, ప్రభాతవార్త:**

విధులు నిర్వహిస్తున్న వి.ఎన్.పల్లి పంచాయతీ కార్యదర్శి నాగభూషణ్‌రెడ్డి ఇంటిపై వి.ఎన్.పల్లి మండలానికి చెందిన కొంత మంది వ్యక్తులు మారణాయుధాలతో దాడి చేసి ఆయన భార్య కళావతమ్మను దుర్భాషలాడారని అలాంటి వ్యక్తులను కఠినంగా శిక్షించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వి.ఎన్.పల్లి పంచాయతీ సెక్రటరీ నాగభూషణంరెడ్డికి రక్షణ కల్పించాలని దాడిని ఖండిస్తున్నామన్నారు. శుక్రవారం ఆయన మిగిలిన కార్యదర్శులతో కలిసి సంఘీభావం తెలిపారు. ఇలాంటి ఘటనలు ప్రభుత్వ ఉద్యోగుల మీద జరుగుతుండడం ఉపేక్షించరాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. అనంతరం వారు ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డికి మెమొరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంఘం ప్రధాన కార్యదర్శి సుధీర్, ఉపాధ్యక్షుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



## తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి

# గల్ఫ్ దేశాల నుంచి విమాన సర్వీసులు

### రాజ్యసభలో ఎంపీలు మేడా, ఆళ్ల

**రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త**

తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి గల్ఫ్ దేశాలనుంచి విమానాల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని రాజ్యసభలో వైసిపి ఎంపీలు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, మెడా రఘునాథ్ రెడ్డి కోరారు. రాజ్యసభలో శుక్రవారం విమానయాన రంగానికి సంబంధించి జరిగిన చర్చలో బిల్లు ఆమోదానికి వైసీపీ మద్దతు పలికింది. ఈ సందర్భంగా కడప జిల్లాకు చెందిన వైసీపీ రాజ్యసభ సభ్యులు మేడ రఘునాథ్ రెడ్డి, వైసీపీకి చెందిన మరో రాజ్యసభ సభ్యులు అయోధ్య రామిరెడ్డి ద్వారా రాయలసీమలో రాయలసీమలో ఐదు లక్షల మంది పైబడి ఉపాధి కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లి ఉన్నారని పేర్కొన్నారు. గల్ఫ్ దేశాల నుంచి అంతర్జాతీయ విమానాశ్రయమైన తిరుపతికి రాకపోకలకు అనుమతి ఇవ్వాలని కోరారు.అందుకు కేంద్ర విమానయాన శాఖ మంత్రి వర్యులు సానుకూలంగా స్పందించడం జరిగిందని ఎంపీ మేడా రఘునాథరెడ్డి రెడ్డిఖి వార్తఖికు తెలిపారు. ఇటీవలే డిల్లీలోని భారతదేశంలోని కువైట్ రాయబారి కార్యాలయంలో హెచ్.ఇ. మెషల్ ముస్తఫా అల్‌షెమాలిని కూడా కలిసి తిరుపతి అంతర్జాతీయ విమానాశ్రయానికి కువైట్ నుంచి విమాన సర్వీసులు నడపాలని కోరినట్లు తెలిపారు.





## మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా రాజ్ కుమార్

లక్కిరెడ్డిపల్లె మార్చి 28 ప్రభాత వార్త



మోడల్ స్కూల్ ప్రిన్సిపాల గా సుందరం రాజకుమార్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలను అన్ని విధాల అభివృద్ధి బాటలో నడిపిస్తామని ఆయన అన్నారు 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఏపీ మోడల్ స్కూల్లో ఇంటర్ మొదటి సంవత్సరం కు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు ఈనెల 18 నుంచి ఏప్రిల్ నెల ఆఖరి వరకు దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు ఎంపీసీ, బైపిసి, సిఇసి ,ఎంఈసి, గ్రూపులు ఉన్నాయని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు దరఖాస్తులు ఆన్లైన్ లో చేసుకోవచ్చన్నారు పూర్తి చేసిన దరఖాస్తులను ఏపీ మోడల్ స్కూల్ కళాశాలలో అప్పగించాలన్నారు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాస్తున్న విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.

## 30న శ్రీ పెద్దపీరయ్య స్వామి ఆరాధన మహోత్సవాలు

బ్రహ్మంగారిమఠం మార్చి 28 ప్రభాత వార్త



త్రికాలజ్ఞాని శ్రీమద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్రస్వామి వారి వరముచే జన్మించిన శ్రీ సిద్ధగురు స్వాములవారి కుమారుడుగు శ్రీ పెద్ద పీరయ్య స్వాములవారి ఆరాధన మహోత్సవాలు ముదుమాల పంచాయతీ శ్రీ సిద్దయ్య స్వాములవారి మఠం నందు ఈనెల 30 ఆదివారం నుంచి 31 సోమవారం వరకు ఘనంగా ప్రారంభం కానున్నట్లు శ్రీ సిద్దయ్య స్వామి వారి మఠం మఠాధిపతులు మరియు శిష్య బృందం తెలిపారు. 30 పూల పూజ శ్రీ సిద్దయ్య స్వామికి శ్రీ పెద్ద పీరయ్య స్వామికి వస్త్రాలంకరణ రాత్రికి గ్రామోత్సవం జరుగును. మైదుకూరు శాసనసభ్యులు మాజీ టిటిడి బోర్డు చైర్మన్ పుట్ట సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో సంస్కృతిక కార్యక్రమాలు జరుగును.31న ఆదివారం పెద్ద,చిన్న వృషభరాజులచే బండలాగు పోటీ లు వున్నాయని, అలాగే 16 మునుముల గుండు ఎత్తిన వారికి బహుమతులు ఉంటాయని తెలిపారు. వచ్చిన భక్తులకు అన్ని ఏర్పాటు చేస్తామని అలాగే చదువు పందిరిలో అన్నదాన కార్యక్రమం మంచినీటి సౌకర్యం ఉంటాయని తెలిపారు. ఇంకా మరెన్నో పలు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయని భక్తులందరూ పాల్గొని శ్రీ సిద్దయ్య స్వామి శ్రీ పెద్ద పేరయ్య స్వామి ఆశీస్సులతో అందరికీ శుభం కలగాలని వారు కోరారు.

## ఎస్సార్ఐటీ లో ఒడిస్సి 2కె25



ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 25 ప్రభాతవార్త :

సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాల నందు శుక్రవారం ఒడిస్సీ 2కె25(కాలేజీ డే) ఘనంగా నిర్వహించామని ప్రిన్సిపాల్ పాండురంగన్ రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జమ్మలమడుగు ఆర్డీవో సాయి శ్రీ,గౌరవ అతిథిగా ప్రొద్దటూరు తహిసీల్దారు గంగన్న, రాజేశ్వరి బిఎడ్ కాలేజీ ప్రిన్సిపాల్ బాలిరెడ్డి,సాయి రాజేశ్వరి నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపాల్ రామానుజమ్మ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధి సాయి శ్రీ మాట్లాడుతూ జీవితములో విజయాలు సాధించాలనే ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని ఇది కేవలము క్రమశిక్షణ హార్డ్ వర్క్ ద్వారానే సాధించవచ్చుని, సోషల్ మీడియా,ఇంటర్నెట్ ను మనకు ఉపయోగపడే చాలా విషయాలు నేర్చుకోవడానికి మాత్రమే ఉపయోగించడము ద్వారా విజయాన్ని సాధించగలమన్నారు. ప్రొద్దటూరు తహిసీల్దార్ గంగయ్య మాట్లాడుతూ మీలో చూస్తున్న ఉత్సాహాన్ని,ఉత్తేజాన్ని చూస్తుంటే నా వయసు 61 నుండి 16 కు తగ్గిందా అనే అంత వాతావరణము కనిపిస్తుందన్నారు. చైర్మన్ మాట్లాడుతూ ఏ వయసులో చేయాల్సిన పని ఆ వయసులో చేయాలనీ అంతకుమించి బాగా చదువుకొని ఉన్నత స్థాయి కి చేరుకోవాలని అన్నారు. కరస్పాండెంట్ వీరకల్యాణ్ రెడ్డి మాట్లాడుతూ సమాజము బాగుంటే మనము బాగుంటామని ఎక్కడ ఎవర్ని బాధపట్టకూడదన్నారు.వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డి చైర్మన్ సెక్రటరీ ప్రిన్సిపాల్ కృషి మరియు అధ్యాపకుల భోధన వళ్ళ రెండు లక్షల వేతనం ఇవ్వబడే కళాశాల నలభై లక్షల వేతనాలు ఇవ్వగలిగే దశకు అభివృద్ధి చెందిందన్నారు. అనంతరము విద్యార్థిని విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, డాన్సులు అలరించాయి. ఈ కార్యక్రమములో హెచ్ఓడిలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## గాయపడిన వ్యక్తికి చేయూత

బద్వేలు అర్బన్, మార్చి 28 ప్రభాతవార్త

ఇటీవల ఓ రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలపాలై వైద్యం చేయించుకునేందుకు స్తోమత లేనీ వెంకటయ్య నగర్ కు చెందిన సురేంద్రకి వాసవి, వనిత క్లబ్ ఆధ్వర్యంలో 2100, అలాగే ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో 2000 లు రూపాయలు అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ సురేంద్ర వైద్య ఖర్చులకు తమ వంతు ఆర్థిక సహాయం అందించామని రాబోయే రోజుల్లో మరేదైనా సహాయం చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా సురేంద్ర కుటుంబ సభ్యులు వాసవి, వనిత ఆర్యవైశ్య మహిళా మండలి వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## పోషణ భీ పడాయి బీ శిక్షణ

చిట్వేలి, మార్చి 28, ప్రభాతవార్త:



సంపూర్ణ ఆరోగ్యంతో పాటు మానసిక,శారీరక అభివృద్ధితో కూడిన విద్యను ఆరు సంవత్సరాలలోపు అంగన్వాడీ పిల్లలకు అందించాలని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పోషణ భీ పడాయి బీ రెండవ బ్యాచ్ ముగింపు శిక్షణ కార్యక్రమం శుక్రవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సిడిపిఓ నిర్మల జ్యోతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సిడిపిఓ మాట్లాడుతూ తల్లి బిడ్డ సంరక్షణ, తల్లిపాల ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యతకు తీసుకోవాల్సిన ఆహారము సంబంధిత విషయాలను అంగన్వాడి సిబ్బంది తప్పక తమ పరిధిలోని బాధితులకు తెలపాలన్నారు. ప్రతి బిడ్డలో పరిపూర్ణత సాధించడమే లక్ష్యంగా సిబ్బంది విధులను నిర్వహించాలని ఈ మూడు రోజుల శిక్షణలో సిడిపిఓ సూచించారు.ఈ శిక్షణా కార్యక్రమంలో సూపర్వైజర్లు వసుంధరమ్మ, విజయ కుమారి, విశాలాక్షి, సురేఖ రాణి,సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయితీ కార్యదర్శి ఇంటిపైన దాడికి నిరసన

రాజుపాళెం,మార్చి28,ప్రభాతవార్త.

వీరపునాయునిపల్లె పంచాయితీ కార్యదర్శి నాగభూషణంరెడ్డి ఇంటిపైన దాడికి పాల్పడిన ఘటనకు నిరసనగా మండల కేంద్రమైన రాజుపాళెంలో శుక్రవారం మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీకార్యదర్శులు కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు వెంకటయ్య ఆధ్వర్యంలో నల్లబాడ్జీలు ధరించి మండలపరిషత్ కార్యాలం ఎదుట నిరసనకార్యక్రమంను చేపట్టి ప్రభుత్వఉద్యోగుల పైన దాడులకు పాల్పడటం హేమమైన చర్య అంటూ నాగభూషణంరెడ్డి కి సంఘీబావం తెలుపుతూ ఎంపిడిఓ రమణారెడ్డికి వినతిపత్రంను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకొని శిక్షించాలని కోరారు. రాజకీయనాయకులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కల్గించటం వారికి అనుకూలంగా, వారు అనుకున్నట్లు చేయాలని వత్తిడి చేయటం,లేదంటే దాడులు చేయటం నేరమని ఉద్యోగుల విధులకు అటంకం కల్గించటం మానుకోవాలని తెలిపారు.



# కూటమి ప్రభుత్వంలో అక్రమాలకు తావులేదు

### రాయచోటి మండల మాజీ ఉపాధ్యక్షులు అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయచోటి మార్చి 28 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వంలో అక్రమాలకు,అవినీతికి,కబ్జాలకు,దౌర్జన్యాలకు తావు లేదని రాయచోటి మండల మాజీ ఉపాధ్యక్షులు అనుంపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజల్లో వస్తున్న విశేష స్పందన చూసి ఓర్వలేని వైసీపీ నేతలు తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఇందులో భాగంగానే కూటమి ప్రభుత్వం ఇటీవల నామినేటెడ్ పదవులను ప్రకటిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం నుండి తనకు సానుకూల స్పందన లభిస్తున్న తరుణంలో తనపై బురదజల్లే ప్రయత్నంలో భాగంగా డాక్టర్ రెడ్డప్పరెడ్డికి సంబంధించిన భూమిని కూటమి నేతలు కబ్జా చేస్తున్నారంటూ తమపై సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు చేస్తుండడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.కబ్జాలకు అక్రమాలకు కేరాఫ్ వైసిపి ప్రభుత్వం అని ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలిపి కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్న విషయం జీర్ణించుకోలేని వైసీపీ నేతలు ఉనికి కోసం ఇలాంటి తప్పుడు ఆరోపణలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇప్పటికైనా వైసిపి నేతలు సోషల్ మీడియాలో తప్పుడు ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

**మున్సిపల్ స్థలానికి నా భూమికి ఎటువంటి సంబంధం లేదు**

నక్కావాండ్లపల్లె నివాసి డాక్టర్ రెడ్డప్ప రెడ్డిమున్సిపాలిటీ స్థలాన్ని ఆక్రమించారంటూ సోషల్ మీడియాలో వచ్చిన ఆరోపణలకు,మునిసిపల్ స్థలానికి తన భూమికి ఎటువంటి సంబంధం లేదని రాయచోటి మండల పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామం నక్కావాండ్లపల్లికి చెందిన డాక్టర్ రెడ్డప్ప రెడ్డి పేర్కొన్నారు. తాను తిరుపతిలో ప్రాక్టీస్ చేసుకుంటూ నివాసం ఉంటున్నానని,టిడ్కో ఇండ్లకు పక్కనే సర్వేనెంబర్ 649/1 లో ఉన్న స్థలం తన భార్య పాపిరెడ్డి రమణమ్మ పేరుతో ఉందన్నారు.ఆ భూమికి టిడ్కో ఇండ్లకు ఇచ్చిన భూమికి ఎటువంటి సంబంధం లేదనే విషయాన్ని మున్సిపల్ అధికారులతో పాటు రెవెన్యూ అధికారులు ధ్రువీకరించిన ఆధారాలు కూడా తన వద్ద ఉన్నాయని,తన భార్య పేరుతో ఆ భూమికి సంబంధించిన పాస్ పుస్తకం కూడా ఉందని చేసుకోవచ్చున్నారు.. కొంతమంది సోషల్ మీడియాలో పనిగట్టుకుని కూటమి ప్రభుత్వం నేతలు మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేశారని చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదని,నా భూమిని ఎవరూ కబ్జా చేయలేదని రెడ్డప్పరెడ్డి మీడియాకు వివరించారు.అవసరమైతే ఎవరైనా వచ్చి తన వద్దను రికార్డులు చూసుకోవచ్చుని, విచారించుకోవచ్చునని ఆయన తెలిపారు.

## వ్యాధుల నుండి పశువులను కాపాడు కోవాలి

సుండుపల్లి, మార్చి 28, ప్రభాతవార్త:




నాబార్డ్ ఆర్‌హెచ్‌జి బి ఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాతోట పథకంలో బాగంగా మండల పరిధిలో ని ఎగువబిడికి, వానరాచపల్లి బిడికి, కొలిమిమిట్ట బిడికిలలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా అసిస్టెంట్ డైరెక్టర్ కె. విజయకుమార్ మాట్లాడుతు సీజనల్ వ్యాధులు బారి నుండి పశువులను కాపాడుకోవాలని రైతులకు చూచించారు. తమ పశువులు ఆవులు, గొర్రెలు, మేకలు,మరియు బర్రెలు పట్ల అప్రమత్తముగా ఉండి సీజనల్ వ్యాదులను ముందుగా గుర్తించి నివారణపై దృష్టి సారించాలని తెలియజేసారు. మరియు ఇబ్బంది పరిస్థితులలో పశువైద్య అధికారికి తెలియ చేయాలన్నారు.నాబార్డు ఆర్ హెచ్ జి బి ఎం ఎస్ సంస్థ వారు పి. నరసింహులు మరియు ఎ డి ఈ పశు వైద్య శిబిరంలో గిరిజనులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు గ్రామీణ ప్రాంతాలలో నిర్వహించే పశు వైద్య శిబిరాలలో తమ పశువులకు సంబంధించిన వ్యాధులపై ఉన్న సమస్యలను సంబంధిత పై అధికారులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు అనంతరం గేదెలు, ఆవులు, మేకలు, గొర్రెలు కు చికిత్స చేశారు. పశువులను పరీక్షించి కావలసిన మందులు కూడా పంపిణీ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మా తోట ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎం బాబు, వెటర్నరీ అసిస్టెంట్ ఎం మూనె నాయక్, బి చంద్ర నాయక్ ప్రజలు పాల్గొన్నారు

## నిత్యావసర సరుకుల పంపిణీ

బద్వేల్ అర్బన్, మార్చి 28, ప్రభాతవార్త

వాసవిక్లబ్ మరియు వనితాక్లబ్ బద్వేల్ వారి అధ్వరం లో "ఉగాది" (శ్రీ విశ్వావసు నామ సం) పునస్కరించుకొని ముందుగానే శుక్రవారం ఆర్యవైశ్యలకు నిత్యావసర వస్తువులు అందజేయడం జరిగింది.శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి దేవస్థానమున నందు మన ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన దాతల సహకారంతో నిత్య అవసరాల సరుకులు పంపిణీ చేశారు. మరియు వారికి నుతానా వస్త్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దాతలకు పలువురు ఆర్యవైశ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యమునకు మన వాసవి క్లబ్ అంతర్జాతీయ సంయుక్త కార్యదర్శి కొండపల్లి వెంకట సుభాష్ కుమార్ , ఐపీసీ అధికారి కుప్పం వెంకట సుబ్బారావు , మరియు కొప్పరపు వైభవ్ ప్రసాద్ , వాసవి క్లబ్ అధ్యక్షుడు అనుములసెట్టిసిద్ధయ్య కార్యదర్శి బచ్చు వెంకట సందీప్ కుమార్ వనితాక్లబ్ అధ్యక్షురాలు చింతకుంట ధనమ్మ వనితాక్లబ్ కోశాధికారి ఉరుమి పద్మావతి పాల్గొన్నారు. అనంతరం అమృత కలశ మునకు సహకరించిన "కొండపల్లి వెంకట సుభాష్ "ను సన్మనించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## ఇరు వర్గాలపై పై కేసు నమోదు

ప్రొద్దుటూరు, మార్చి 28, ప్రభాతవార్త

గోపవరం పంచాయతీ ఉప సర్పంచి ఎన్నిక నేపథ్యంలో తనపైదాడి చేశారని ఈశ్వరరెడ్డి నగర్ కు చెందిన మేరువ హరి ఫిర్యాదు మేరకు పలువురిపై కేసు నమోదు చేశామని టూ టౌన్ పోలీసులు తెలిపారు. ఈశ్వరరెడ్డి నగర్ కు చెందిన మేరువా హరి గోపవరం పంచాయతీ 20వ వార్డు మెంబర్ చిమ్మని హరి వద్ద డ్రైవర్ గా పనిచేస్తూ, గురువారం వారిని గోపవరం పంచాయతీ కార్యాలయానికి తరలించే నేపథ్యంలో టిడిపి నాయకులు తోట మహేశ్వర రెడ్డి, బచ్చల ప్రతాప్, చీమల రాజశేఖరరెడ్డి, నవీన్ రెడ్డి (నవీన్ సెల్ పాయింట్), పగిడేల దస్తగిరి, మరో 46 మంది దాడి చేయగా తనకు రక్త గాయాలయ్యాయని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో తెలిపారు. హరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు వివరించారు. కాగా టిడిపి నాయకుల ఫిర్యాదు మేరకు పలువురు వైసీపీ నాయకులపై కేసు నమోదు చేశామన్నారు.

## గాంధీ బొమ్మ వద్ద చలివేంద్రం ఏర్పాటు

పోరుమామిళ్ల రూరల్, మార్చి 28 ప్రభాతవార్త:




తీవ్రమైన వేసవిలో దాహం తీర్చేందుకు పోరుమామిళ్ల మేజర్ పంచాయతీలోని గాంధీ బొమ్మ వద్ద చలివేంద్రం ఏర్పాటు చేశామని సర్పంచ్ యనమల సుధాకర్ తెలిపారు. పంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం కార్యక్రమాన్ని ఎంపీడీవో రమణారెడ్డి ప్రారంభించారు. ప్రస్తుతం వేసవిలో ఎండ తీవ్రత అధికంగా ఉండటం వలన అత్యవసరమైతేనే ప్రజలు బయటికి రావాలని ఆయన కోరారు. వడ దెబ్బకు గురికాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ఈవో రవిశంకర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి ఇంటిపై దాడి తగదు

పోరుమామిళ్ల రూరల్, మార్చి 28 ప్రభాతవార్త:

వీరప్పనాయన పల్లె పంచాయతీ కార్యదర్శి నాగభూషణ్ రెడ్డి ఇంటిపై దాడి తగదని మండలంలోని పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఆర్ రమణారెడ్డి కి వినతి పత్రం ఇవ్వడంతో పాటు నినాదాలు చేశారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం ప్రతినిధులు సుందర్ సుకుమార్, సీనియర్ కార్యదర్శులు ఓబులేసు, రాజీవ్ రెడ్డి, నారాయణ బాబు, చెన్నకేశవరెడ్డి తదితరులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులపై దాడి చేస్తే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలకు వచ్చేవారు ఉండరని ఆందోళన వ్యక్తం చేశారు. ఏదైనా సమస్య ఉంటే సామరస్యంగా కార్యాలయాల్లో మాట్లాడుకొని పరిష్కరించుకోవాలే తప్ప ఇళ్లపై దాడి చేయడం అనాగరికమన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దాడులు జరగకుండా ఉన్నతాధికారులు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.



## చలివేంద్రాన్ని ప్రారంభించిన ఎంపీపీ

దువ్వూరు, మార్చి 28, ప్రభాతవార్త:



స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపీపీ కానాల జయ చంద్రా రెడ్డి చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల మేరకు ప్రభుత్వ కార్యాలయాల వద్ద వివిధ పనుల కొరకు వచ్చే ప్రజల కోసం చలివేంద్రాలు ఏర్పాటుచేయాలని ఆదేశించడంతో దీన్ని ఏర్పాటుచేశామన్నారు. స్థానికంగా సచివాలయం, ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల నందున అక్కడకు వచ్చే ప్రజలు మంచినీటి కొరకు ఇబ్బందులు పడకుండా వీటిని ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ, ఏఓ వీరారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## అప్పుల బాధతో బద్వేలులో వ్యక్తి ఆత్మహత్య

బద్వేలు, మార్చి 28(ప్రభాతవార్త ):

పురుగుల మందు తాగి పగడాల చంద్రకుమార్ (36)అనే వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శుక్రవారం పట్టణంలో చోటు చేసుకుంది. మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద గ్రహానికి చెందిన పగడాల చంద్రకుమార్ అనే వ్యక్తి మూడు రోజుల క్రితం పట్టణంలోని నెల్లూరు రోడ్ లో వున్న దీక్షిత లాడ్జిలో దిగడం జరిగింది.ఈ క్రమంలో శుక్రవారం ఆయన వుంటున్న గదినుంచి విపరీతమైన పురుగుల మందు వాసన రావడంతో లాడ్జి నిర్వాహుకులు అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు డోర్ తెరవగా చంద్రకుమార్ మృతునిగా కనిపించాడు. అతని వద్ద పురుగుల మందు డబ్బా వుండటంతో, పురుగుల మందు తాగి చనిపోయివుంటాడనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. మృతదేహాన్ని 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా మృతునికి భార్య ,ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అమర్నాథ్ రెడ్డి

మదనపల్లి క్రైమ్ మార్చి 28 ప్రభాతవార్త.

మదనపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా బి అమర్నాథ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మనోహర్ లు ఎన్నికయ్యారు. కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ భవనంలో అసోసియేషన్ ఎన్నికలను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా అమర్నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా మనోహర్, ఉపాధ్యక్షుడిగా శివకుమార్ రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా సోమశేఖర్, కోశాధికారిగా అహమ్మద్ నజీరుద్దీన్, గ్రంథాలయ కార్యదర్శిగా రెడ్డి నాగులు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా విజయ్ కుమార్, ప్రతాపరెడ్డి, శైలజ, సంపత్, దినేష్ కుమార్ రెడ్డి తదితరులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు మాట్లాడుతూ న్యాయపదుల సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. బార్ అసోసియేషన్ కమిటీని పలువురు అభినందించారు.

## పసుపునీటితో ఎన్‌టిఆర్ విగ్రహం శుభ్రత

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :

పట్టణంలోని ఎన్‌టిఆర్ సర్కిల్‌లో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహాన్ని టిడిపి నాయకులు శుక్రవారం పసుపునీటితో శుభ్రపనరిచారు. శనివారం తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ముందురోజు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సూచనలతో ఎన్‌టిఆర్ విగ్రహం చుట్టూ ఉన్న పరిసరాలను శుభ్రపరచి విగ్రహాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ విశిష్టతను తెలియజేశారు. ఈకార్యక్రమంలో టిఎన్‌ఎస్‌ఎఫ్ ప్రభాకర్, డ్యాన్స్ రెడ్డప్ప, నవీన్‌చౌదరి, కోణ భాస్కర్, రంగస్వామినాయుడు, శ్రీనివాసులునాయుడు, వినోద్, సుధాకర్‌నాయుడు, బాలాజి, శంకర్, జేసిబి వేణు, జయచంద్రా తదితరులు పాల్గొన్నారు.

## ఫారంఫాండ్ పనులను పరిశీలించిన డ్వామా పీడీ

సిద్దవటం, మార్చి 28, ప్రభాతవార్త:

మండలంలోని శాఖరాజుపల్లె, ఉప్పరపల్లె, బొగ్గిడివారిపల్లె గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫారం ఫాండ్ పనులను శుక్రవారం డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ ఆదిశేషారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఫారంఫాండ్ పనులను చేపట్టడం జరుగుతోందన్నారు. ఈ పనుల వలన రైతులకు నీటి నిల్వలను పెంచే అవకాశం ఉందన్నారు. భూమిలో నీటి నిల్వలు పెరిగి భూ సారం పెరుగుతుందన్నారు. కొంత మంది ఉపాధి హామీ కూలీలకు వేతనాలు అందలేదని కూలీ శాతం కూడా తక్కువగా వస్తోందని కూలీ రేట్లను పెంచాలని ప్రాజెక్టు డైరెక్టర్‌కు వివరించారు. ఈ విషయంపై స్పందించిన ఆయన కూలీల వేతనాలు వెంటనే వచ్చే విదంగా చూస్తామని, కూలీ డబ్బులను పెంచే విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని పీడీ తెలిపారు. శాఖరాజుపల్లి గ్రామంలో గోకులాల షెడ్లను చాముండేశ్వరీపేట గ్రామంలోని ఉపాధి హామీ పథకం ద్వారా సాగు చేసిన ఉద్యానవన పంటలను పరిశీలించి తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీవో నరసింహులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువుల దాహార్తికి 22 నీటి తొట్టెలు మంజూరు

కురబలకోట, మార్చి 28 ప్రభాతవార్త :



వేసవిలో పశువుల దాహార్తికి ఈజీఎస్ కింద 22 నీటి తెట్టెలు కురబలకోట మండలానికి మంజూరు అయినట్లు ఉపాధిహామీ ఏపిఓ జి.సుబ్రమణ్యం తెలిపారు. ఒక్కో తొట్టి నిర్మాణానికి రూ.32వేలు చొప్పున మంజూరు అయినట్లు ఆయన తెలిపారు. 13పంచాయితీల్లో అధికశాతం పశువులు, నీరు ఉన్నచోట ఈ తొట్టి నిర్మాణానికి ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. వందరోజుల పనికింద కూలీలకు ఉపాధి కల్పించే పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ పథకం కింద 714మంది కూలీలు పనులు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. చెరువుల్లో పూడికతీత, ఫార్మఫండ్స్, క్యాటరిన్‌ఫామ్స్, ట్రెంచీల పనులు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ పండ్లతోటల పెంపకానికి ఆసక్తిగల రైతులు ధరఖాస్తు చేసుకుంటే ఈజీఎస్ కింద మంజూరు చేస్తానని ఆయన తెలిపారు.

## ఏఎంసి మార్కెట్ యార్డ్ చైర్మెన్‌గా పురం. రామ్మూర్తి

పీలేరు మార్చి 28 ప్రభాతవార్త :



పీలేరు ఏఎంసి రైతు మార్కెట్ యార్డు చైర్మన్‌గా పురం రామ్మూర్తి ఎన్నికయ్యారు. శుక్రవారం తెలుగుదేశం పార్టీ 47 మందితో తొలి జాబితా విడుదల చేయడం జరిగింది. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా పురం రామ్మూర్తి, కలికిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మాలతి, వాల్మీకిపురం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా చంద్రమోళిని నియమిస్తూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రకటించింది. నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ లుగా ఎన్నికైన రామ్మూర్తి, మాలతి, చంద్రమోళి మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీకోసం కష్టకాలంలో నాయకుడి వెంట ఉండి ప్రతి ఎన్నికకు ముందుండి నడిపించి పార్టీ కోసం అహర్నిశలు కార్యక్రమాల్లో పాల్గొని పార్టీని కాపాడుకుంటూ గుర్తింపు తీసుకొచ్చిన ఆధారంగా, పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చొరవతో కష్టానికి ఫలితంగా గుర్తించి, మా మీద నమ్మకంతో బాధ్యతగా రైతు మార్కెట్ యార్డ్ పదవులు ఇచ్చి ఈ అవకాశం కల్పించినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మార్కెట్ కమిటీ చైర్మెన్‌గా కోసూరి చంద్రమోళి

వాల్మీకిపురం, మార్చి 28 ప్రభాతవార్త:



వాల్మీకిపురం మార్కెట్ కమిటీ చైర్మన్ గా కోసూరి చంద్రమోళిని నియమిస్తూ శుక్రవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వాల్మీకిపురం పట్టణానికి చెందిన చంద్రమోళి తండ్రి కోసూరి నరసింహులు సైతం గతంలో మూడు పర్యాయాలు మార్కెట్ కమిటీ చైర్మెన్గా, సింగల్ విండో అధ్యక్షుడిగా, సూపర్ బజార్ అధ్యక్షుడిగా పనిచేస్తూ పలు పదవులను అలంకరించి దశబ్దాల రాజకీయంలో నల్లారి కుటుంబానికి అత్యంత సన్నిహితంగా ఉంటూ వస్తున్నారు. వాల్మీకిపురంలో బలమైన రాజకీయ కుటుంబంగా వీరికి పేరు ఉంది. మాజీ సీఎం నల్లారి కిరణ్కుమార్ రెడ్డి, ఈయన సోదరుడు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిలకు అత్యంత సన్నిహితంగా కోసూరి కుటుంబం మెలుగుతుంది. చంద్రమోళి 2013 నుంచి మూడు పర్యాయాలు వాల్మీకిపురం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ గా పనిచేశారు ప్రస్తుతం వాల్మీకిపురం మార్కెట్ కమిటీపై పూర్తి పట్టు ఉండడంతో భవిష్యత్తులో సైతం మార్కెట్కమిటీని లాభాలబాటన పట్టించే అవకాశం ఉంది ఈ సందర్భంగా ఖిప్రభాతవార్త తో చంద్రమోళి మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన సీఎం చంద్రబాబునాయుడు, మాజీ సీఎం నల్లారి కిరణ్కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

## పని దినాలు 200 రోజులు కల్పించాలి

రైల్వే కోడూరు మార్చి 28 ప్రభాత వార్త

ఉపాధి హామీ పథకం పని దినాలు రెండు వందల రోజులు పెంచాలని సిపిఐ (ఎం ఎల్) లిబరేషన్ జిల్లా కమిటీ సభ్యులు సిగి చెన్నయ్య అన్నారు. శుక్రవారం అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు మండలం ఉల్లిగడ్డ పోడు పంచాయతీ బంగ్లామిట్ట ఉపాధి హామీ కూలీలు సమస్యల గురించి ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు భద్రత కల్పించడంలో అధికారులు ఘోరంగా విఫలమయ్యారన్నారు. వారి కి పని ముట్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు,ఎండలు త్రీవంగా ఉండటం వల్ల వారికి మంచి నీళ్ళు మజ్జిగ అందించాలని ఆయన కోరారు. షామీనా ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు అన్ని రకాల వస్తువులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుబ్బయ్య ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలతో అధిక దిగుబడులు

కురబలకోట, మార్చి 28 ప్రభాతవార్త :



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

భూసార పరీక్షల ఫలితంగా వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చునని అన్నమయ్య జిల్లా వ్యవసాయశాఖ అధికారి చంద్రానాయక్ అన్నారు. శుక్రవారం కురబలకోట మండలం చింతమాకులపల్లె గ్రామంలో రైతులకు భూసార పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయంలో అధిక దిగుబడులు పొందాలంటే ప్రతిరైతు భూసారపరీక్షలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆ పరీక్షల ఫలితంగా పంటలకు ఎరువుల వినియోగానికి ఎంతశాతం వినియోగించవచ్చునని తెలిపారు. ప్రతిరైతు వ్యవసాయ పంటల్లో మార్పులు చేయాలన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే పంటలపై మక్కువ చూపాలని అన్నారు. భూసార పరీక్షల వల్ల మొక్కల పెరుగుదలకు అవసరమైన ముఖ్య పోషకాలు మన పొలంలో సరిపడే ఉన్నాయా లేదా అని తెలుసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ రాధ, రైతు సేవా కేంద్ర సహాయకులు స్వాతి, రాధ, ఖాన్, కల్పన, రైతులు పాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యలపై సిపిఎం నిరసనలు

### ఈఈ కార్యాలయం వద్ద ధర్నా

మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :




ధర్నాచేస్తున్న దృశ్యం

విద్యుత్ సమస్యలపై సిపిఎం నాయకులు శుక్రవారం విద్యుత్ ఈఈ కార్యాలయం వద్ద నిరసనలు వ్యక్తం చేశారు. జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ట్రూఆఫ్, సర్దుబాటు, ఇతర సుంకాలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్ పోయి బాబు వచ్చినా తప్పని విద్యుత్‌షాక్‌లు అంటూ నిరసనలు వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలో లేనప్పుడు వైసిపి ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచితే టిడిపి అధికారంలోకి వచ్చిన తగ్గిస్తామని చెప్పిన మాటలకు పొంతన లేకుండా నాయకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. విద్యుత్ వాడిన బిల్లుకన్నా ఇతర చార్జీలే అధికంగా ఉంటున్నాయని తెలిపారు. వైసిపి హాయాంలో రూ.35వేల కోట్లను పెంచితే కూటమి ప్రభుత్వం 9నెలల్లో రూ.15వేలకోట్లు విద్యుత్ చార్జీలు పెంచారన్నారు. స్మార్ట్ మీటర్లను పెడితే పగలుగొడుతానని ఎన్నికలకు ముందు చెప్పిన మంత్రి నారా లోకేష్ ప్రస్తుతం ఏం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం తుంగలో తొక్కుతోందన్నారు. స్మార్ట్ మీటర్లు బిగించే విధానాన్ని త్వరలో ఉపసహరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సిపిఎం నాయకులు హరిశర్మ, ప్రభాకర్‌రెడ్డి, నాగరాజు, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

## సాదక్ హాస్పిటల్ వారి సేవలు అభినందనీయం

బద్వేల్ అర్బన్, మార్చి 28, ప్రభాతవార్త

నిరుపేదలకు వైద్య సేవలు అందించడంలో వారికి సాటి లేరు డాక్టర్ సాదక్, డాక్టర్ జరీనాకు ఘన సన్మానం టౌన్ బద్వేల్ టౌన్ సిద్దడం రోడ్ లో ఉన్న సాధక్ హాస్పిటల్ డాక్టర్ హుస్సేన్ మరియు వారి శ్రీమతి షేక్ జరీనా బేగం చిన్నపిల్లల వైద్య నిపుణులు వారికి ఈరోజు ఉదయం 11 గంటలకు బద్వేల్ టౌన్‌లోనీ పలు ప్రజాసంఘాలవారు అభినందనలు తెలుపుతూ సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసంలో బద్వేల్ పట్టణ ప్రజలకు అవసరాలను గుర్తుపెట్టుకుని కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి వైద్యం అందాలనే ఉద్దేశంతో ఉచితంగా వైద్య సేవలు అందించినందుకు గుర్తుగా అభినందించారు. శాలువలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ పట్టణ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నాగబాల వెంకటేశ్వర్లు రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం సంఘం కార్యదర్శి బద్వేల్ గురుమూర్తి మరియు బద్దెన కళా పీఠం వ్యవస్థాపకులు గంగసాని సాంబశివారెడ్డి మరియు బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఎస్ ఏ సత్తార్ షేక్ అన్వర్ భాష మరియు ఆడిటర్ అల్ల బకాష్ మరియు జగన్ ట్రావెల్స్ రసూల్ ఖాజాగౌస్ టెలిఫోన్ అధికారి బాలయ్య ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ కరిముల్లా తదితరులు పాల్గొన్నారు.



## వైఎస్‌ఆర్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉప్పలపాటి యోబు

**జమ్మలమడుగు, మార్చి 28, ప్రభాతవార్త:**



వైఎస్ఆర్‌సీపీ 2025వ సంవత్సరం నూతన కార్యవర్గంలో ఉప్పలపాటి యోబును వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎస్సీ విభాగంలో నియమించడం జరిగింది. అందుకు కృతజ్ఞతగా శుక్రవారం ఉప్పలపాటి యోబు వైసీపీ అధ్యక్షులు వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డికి, పి.రవీంద్రనాథ్‌రెడ్డికి, కడప జిల్లా మేయర్ సురేస్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి, ఎం.సుధీర్‌రెడ్డిలకు తనకు పార్టీ పదవి వచ్చినందుకుగాను సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పదవిని నాపై నమ్మకం ఉంచి పార్టీ అప్పగించినందుకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు శిక్షణ

**కడప లీగల్, మార్చి 28, ప్రభాతవార్త:**

ఏపీ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి మరియు మీడియేషన్ కన్సిలేషన్ ప్రాజెక్టు కమిటీ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీదేవి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ క సీనియర్ సివిల్ జడ్జి ఎస్.బాబా ఫకద్దీన్ న్యాయ సేవా సదన్ కడప నందు శుక్రవారం మధ్యవర్తిత్వంపై న్యాయవాదులకు 40 గంటల శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఈ సందర్భంగా రోల్ ప్లే-7 మోహన్ వర్సెస్ సాఫ్ట్ డ్రింక్, న్యాయపరమైన మధ్యవర్తుల కోసం నైతిక సూత్రాలు, డాక్యుమెంటరీ, ఇంటరాక్టివ్ సెషన్, ముగింపు వ్యాఖ్యలు తదితర వాటిని వివరించారు. అనంతరం కడప మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వరరావు, కడప సెక్రటంరీ కం సీనియర్ సివిల్ జడ్జీ బాబాఫకృద్దీన్‌లు మార్చి 24వ తేదీ నుంచి మార్చి 28 వరకు (5 రోజులు) మధ్యవర్తిత్వంపై శిక్షణ పొందిన న్యాయవాదులకు ముగింపు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీజీ సురేష్, రీసోర్స్ పర్సన్/ట్రైనర్, కేరళ జి.జ్యోతి, రీసోర్స్ పర్సన్/ట్రైనర్ కేరళ మరియు న్యాయవాదులు పాల్గొన్నారు.

## వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడుగా మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డి

**గాలివీడు, మార్చి 28(ప్రభాతవార్త):**



వైఎస్ఆర్‌సీపీ మండల పార్టీ అధ్యక్షుడుగా మిట్టపల్లి యదుభూషణ్‌రెడ్డిని నియమించినట్లు ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మీద విశ్వాసంతో మండల అధ్యక్ష పదవికి ఎంపిక చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కారకులైన వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డి, వైసీపీ అధికార ప్రతినిధి రమేష్‌కుమార్‌రెడ్డిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మండల కన్వీనర్‌గా పార్టీకి అందించిన సేవలను గుర్తుకు చేసుకుంటూ అదే ఉత్సాహంతో మండల అధ్యక్షుడి పదవికి వన్నె తెచ్చేలా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో వైసీపీ అధికారంలోకి తీసుకురావడానికి నిత్యం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదవాలి

**గాలివీడు, మార్చి 28(ప్రభాతవార్త):**



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత విద్య అవకాశాలను అందిపుచ్చుకోవాలని చిన్నపిల్లల వైద్యులు మహేష్‌నాయక్ అన్నారు. శుక్రవారం స్థానిక రవిచంద్ర సీబీఎస్ఈ, జూనియర్ కళాశాలల్లో జరిగిన కాన్వికేషన్‌డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడారు. చదువులపై విద్యార్థులు ఇష్టాన్ని పెంచుకొని చదివితేనే ఉత్తమ ఫలితాలు లభిస్తాయన్నారు. నేటి సమాజంలో జీవనశైలిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, కష్టపడి చదివిన వారికి ఫలితం దక్కుతుందన్నారు. విద్యార్థులు చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, సోషల్ మీడియా చాటింగ్‌లతో మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ లిజాజాయ్ పాల్గొన్నారు.

## ఎరువుల వినియోగంపై అవగాహన

**రైల్వే కోడూరు మార్చి 28 ప్రభాతవార్త**



మండలంలోని నాలుగవ రైతు సేవా కేంద్రం నందు రైతులకు రైతు సేవా కేంద్రాల సిబ్బందికి భూ ఆరోగ్య పలితాల పత్రం ఆధారంగా పంటలకు ఎరువులు వినియోగంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ టి ఏ కవిత, సహాయ వ్యవసాయ సంచాలకులు, భూ ఆరోగ్య ఫలితాలను తెలుసుకొని భూసార పరీక్ష కేంద్రం సూచించిన విధంగా ఎరువులు వినియోగం చేస్తే భూములు ఆరోగ్యం కాపాడుతూ ఎరువులపై ఖర్చులు తగ్గించుకొని అధిక దిగుబడులు పొందవచ్చునని ఏడిఏ కవిత తెలిపారు. 2024-25 సంవత్సరాలలో భూసార పరీక్ష ఫలితాలలో వచ్చిన 920 మంది రైతులకు ఫలితాలు ఆధారంగా రైతులచే ఎరువులు వేయించి రైతులు అధిక దిగుబడులు పొందేలా కృషి చేయాలని ఆమె ఆదేశించారు. మండల వ్యవసాయ అధికారి జి సుధాకర్ మాట్లాడుతూ భూ ఆరోగ్య ఫలితాల పత్రం ఆధారంగా ఎలా ఎరువులు ఎలా వేయాలో రైతు సేవా కేంద్ర సిబ్బందికి, రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి భాస్కర్, మండలానికి చెందిన రైతు సేవా కేంద్రాల్లో పని చేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 7 మంది అభ్యర్థులు ఎంపిక

**తంబళ్లపల్లె మార్చి 28 ప్రభాతవార్త ః**



సూచనలు ఇస్తున్న టిఓ నాగరాజు.

శ్రీ టి ఎన్ వెంకట సుబ్బారెడ్డి మెమోరియల్ ప్రభుత్వ ఐటిఐ లో శుక్రవారం జరిగిన జాబ్ మేళాలో ఏడు మంది అభ్యర్థులు ఎంపికైనట్లు ట్రైనింగ్ ఆఫీసర్ నాగరాజు తెలిపారు. రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ, సీడాప్ మరియు జిల్లా ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజ్ ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాలో 12 మంది నిరుద్యోగులు హాజరుకాగా ఏడు మంది ముత్తూట్ ఫైనాన్స్ ప్రతినిధి పవన్ కళ్యాణ్, హుండాయ్ ప్రతినిధి రవితేజ హాజరై ఏడు మందిని ఎంపిక చేసుకొని వారికి రూ 15000, రూ 20000 జీతంతో ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా టిఓ నాగరాజు మాట్లాడుతూ తంబళ్లపల్లె ఐటిఐ లో ప్రతినెలా జరిగే జాబ్ మేళాలో నిరుద్యోగులు పాల్గొని ఉద్యోగ అవకాశాలు పొంది నిరుద్యోగ నిర్మూలన చేయాలనే ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని కోరారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో ఏపీ ఎస్ ఎస్ డి సి స్కిల్ హబ్ కోఆర్డినేటర్ చౌదయ్య, ఐటిఐ అధ్యాపక బృందం, నిరుద్యోగులు పాల్గొన్నారు.

## మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఏపీ రవీంద్ర

**మైదుకూరు, మార్చి 28, ప్రభాతవార్త:**

మైదుకూరు మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్, అందే పాపయ్య గారి రవీంద్ర పేరును ప్రకటించడంతో నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నివాసంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వీట్లు పంచి కృతజ్ఞతలు తెలియజేశారు.

## నేడే డయల్ యువర్ డిఎం

**పీలేరు మార్చి 28 ప్రభాతవార్త :**

స్థానిక డిపో మేనేజర్ నిర్మల అధ్యక్షతన శనివారం డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నారు. 29 వ తేదీన శనివారం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించుచున్నారు. కావున ప్రయాణికులు డిపో పరిధి లో ఏమైనా సమస్యలు ఉన్నను మరియు సూచనలు, సలహాలు ఉన్నను ఇవ్వవలసినదిగా కోరుతున్నాము. సంప్రదించ వలసిన ఫోన్ నెం.9959225679.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న భూపేష్ రెడ్డి



**యర్రగంట్ల మార్చి 28 ప్రభాతవార్త**

రంజాన్ మాసం సందర్భంగా, యర్రగుంట్ల పట్టణంలో, మండలంలోని ముస్లిం సోదరులకు, ఇఫ్తార్ విందు ఏర్పాటుచేసిన, శాసనసభ్యులు ఆదినారాయణ రెడ్డి, జమ్మలమడుగు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ భూపేష్ సుబ్బారామిరెడ్డి అనంతరం ముద్దనూరు రోడ్డు నందు ఉన్న జామియా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ అందజేశారు. అనంతరం భూపేష్ రెడ్డి మాట్లాడుతూ ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు అంటూ మత సమరసాన్ని చాటి చెప్పేది రంజాన్ మాసం అని ఈ కార్యక్రమంలో యర్రగుంట్ల మండలం ఎన్డీఏ కూటమి ఇన్చార్జి మధుసూదన్ రెడ్డి, ముస్లిం సోదరులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు చేపట్టాలి

**చాపాడు. మార్చి 28, ప్రభాతవార్త**



రానున్న వేసవి దృష్ట్యా గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మండల పరిషత్ అధ్యక్షులు లక్ష్మయ్య తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సభా భవనం నందుమండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నీటి ఎద్దడి నివారణ చర్యలలో భాగంగా 28 లక్షలకు ప్రతిపాదనలు పంపినట్లు ఏఈ మహమ్మద్ హుస్సేన్ తెలిపారు. మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో చేతి పంపు పనిచేయలేదని ఎంపిటీసీ రమాదేవి సభా దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఏడాది పంట నష్ట పరిహారంపై నివేదిక అందజేస్తే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు ఎంపీపీ తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనలో భాగంగా ఏప్రిల్ నుండి శిక్షణ ఇవ్వనున్నట్లు వెలుగు ఏపీఎం శ్రీధర్ తెలిపారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా, కోట్లు 5,46 లక్షలు వేతనాల ద్వారా, కోటి 1,5లక్షలు మెటీరియల్ ద్వారా నిధులు రావాలని అధికారులు తెలిపారు. కేసి కాలువ ద్వారా నీటి విడుదల విషయంలో ఆ శాఖ అధికారులకు స్పష్టత లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో.ఏ. వీర కిషోర్ ఈఓపిఆర్డి రాధాకృష్ణవేణి, పరిపాలనాధికారి రామానుజం, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## తిరుమలరెడ్డిపల్లె గ్రామాన్ని సందర్శించిన ఎంపిడిఓ

**రామసముద్రం మార్చి 28 ప్రభాతవార్త.**



మండలం పెద్దకురప్పల్లె గ్రామ పంచాయతీ తిరుమలరెడ్డిపల్లె గ్రామాన్ని శుక్రవారం ఎంపిడిఓ భాను ప్రసాద్, సర్పంచ్ రెడ్డెప్పనాయుడు పంచాయతీ సెక్రెటరీ సురేంద్ర బాబు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు నిర్మాణానికి పరిశీలించారు. తిరుమల రెడ్డిపల్లె గ్రామంలో కాలువలు అస్తవ్యస్థంగా ఉన్నాయి. మురుగు వెళ్లేందుకు సరిగా నీటి కాలువ లేకపోవడంతో ఇళ్లలోని మురుగు నీరు అంతా అక్కడే నిల్వ ఉండి దుర్వాసన వస్తోందని గ్రామస్థులు ఎంపిడిఓ కు తెలిపారు. వెంటనే స్పందిస్తూ. కాలువలను పరిశీలించి వెంటనే కాలువలు నిర్మించేందుకు త్వరగా మంజూరుకు చర్యలు తీసుకుంటామని ఎంపిడిఓ భానుప్రసాద్ తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఓ భానుప్రసాద్, సర్పంచ్ రెడ్డెప్పనాయుడు, సెక్రెటరీ సురేంద్ర బాబు, వడ్డెర చంద్రప్ప, అమర తదితరులు పాల్గొన్నారు.

## వక్ఫ్ సవరణ బిల్లును రద్దు చేయాలని నిరసన

**పీలేరు, మార్చి 28 ప్రభాతవార్త :**



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

అల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు, వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా అన్నమయ్య జిల్లా, పీలేరు పట్టణంలోని అన్ని మసీదుల్లో శుక్రవారం నల్ల రిబ్బన్లతో ముస్లింలు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ, వక్ఫ్ సవరణ బిల్లుతో ముస్లింల హక్కులకు తీవ్ర నష్టం కలగనుందని, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ఇది ప్రమాదకరమని పేర్కొన్నారు. వక్ఫ్ ఆస్తులు ముస్లిం సమాజానికి చెందినవని, వాటిపై ఏ విధమైన ప్రభుత్వ జోక్యం సహించబోమని స్పష్టం చేశారు. ఈ బిల్లుతో ముస్లిం మైనారిటీ హక్కులు హరించి పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జామియా మస్జిద్ ముత్తవల్లి అల్లాఉద్దీన్, హజరత్ ముక్తి, అబ్దుల్లా, షేక్ షాకీర్, ఆబిద్, ఉబేదుల్లా, దావుద్, ఖాజా, పెద్ద సంఖ్యలో రాజకీయరహితంగా ముస్లిం యువత, ఆటో డ్రైవర్లు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నేడు టౌన్‌బ్యాంకు సాధారణ సమావేశం

**మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :**

మదనపల్లె కో-ఆపరేటీవ్ టౌన్‌బ్యాంకు సాదారణ మహాజన సభ సమావేశం శనివారం ఉదయం 10.30గంటలకు ఎన్‌విఆర్ కళ్యాణ మండపం నందు జరుగుతుందని ఛైర్మెన్ నాదేళ్ళ విద్యాసాగర్, సిఈఓ పివి.ప్రసాద్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంకు ఆర్థిక ప్రగతిని సమీక్షించడంపై చర్చించడం జరుగుతుందన్నారు. బ్యాంకు వ్యాపార లావాదేవీలు, కోఆపరేటీవ్ సొసైటి చట్టప్రకారం చర్చించాల్సిన అంశాలపై ఆమోదించడం జరుగుతుందన్నారు. సభ్యులు ఈ సమావేశానికి హాజరు కావాల్సిందిగా కోరారు.

## ఉపాధి హామీ పనులు పెంచాలి

**తంబళ్లపల్లె మార్చి 28 ప్రభాతవార్త ః**

తంబళ్లపల్లె నియోజకవర్గం లో కరువు ఛాయలు అలుముకున్నాయని పనులు కరువై కూలీలు వలస బాట పడుతున్నారని నియోజకవర్గంలోని 6 మండలాలలో ఉపాధి హామీ పనులు పెంపుతో పాటు విరివిగా వాటర్ షెడ్ లు ఏర్పాటుతో బాటు పనులు కల్పించాలని జిల్లా డ్రామా పీ.డి వెంకటరత్నం ను తంబళ్లపల్లె జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ కోరారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో సాయినాథ్ పీడి తో కలిసి తంబళ్లపల్లె నియోజకవర్గం లో కరువు సమస్యను ఆయనకు వివరించి కరువు నివారణకు భూగర్భ జలాల పెంపు పనులు, పశుగ్రాసం, పశువులకు నీటి తొట్టెల నిర్మాణం చేపట్టాలని, సకాలంలో కూలీలకు బిల్లులు చెల్లింపు చేపట్టాలని, జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి పని కల్పించాలని కోరగా పీ.డీ సానుకూలంగా స్పందించి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సాయినాథ్ వెంట ములకలచెరువు ప్రధాన కార్యదర్శి సుదర్శన్, ఆవుల శంకర, సీనియర్ నాయకుడు పవన్ రెడ్డి, నాని అర్జున్, నాగేంద్ర జనసేన నాయకులు పాల్గొన్నారు.



సమస్యలను పీ.డీకి వివరిస్తున్న జనసేన ఇంచార్జ్ సాయినాథ్

## కళాకారుడు హరినాథ్ కు సన్మానం

**లక్కిరెడ్డిపల్లి: మార్చ్ 28 ప్రభాత వార్త**



ప్రపంచ రంగస్థల నాటక దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 27న జరుపుకుంటారు. అంతర్జాతీయ రంగస్థల నాటక సంస్థ 1961లో ఈ దినోత్సవాన్ని మొదట ఏర్పాటు చేసింది. మరుగున పడుతున్న కళాకారులను ఆదరిస్తూ కర్ణాటక రాష్ట్రంలోని చింతామణి లోని శ్రీ విద్యా గణపతి రంగస్థల కళామందిరం నందు ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భముగా ఈ ఏడాదికి గాను మార్చ్ 27 గురువారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని సకల కళారంగం ఆల్ ఇండియా కళారంగ సంస్థ తెలుగు, తమిళం, కన్నడ పౌరాణిక పద్యనాటక ప్రదర్శనలు చేసిన పలువురు కళాకారులను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం మద్దిరేవుల గ్రామం ఈడిగపల్లె కి చెందిన రంగస్థల కళాకారుడు తుమ్మల హరనాథ్ ను ఆల్ ఇండియా కళారంగం వ్యవస్థాపక అధ్యక్షులు మాదుగుల సుదీర్, శాలువతో సన్మానించి మెమెంటో ను, ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడుకు చెందిన ఆల్ ఇండియా కళారంగం కమిటీ సభ్యులు ఎం. రవి వర్మ, వంగపండు కృష్ణ, హెచ్. ఎన్. శ్రీనాథ్, ఆల్ ఇండియా కళా రంగం తమిళనాడు కన్వీనర్ శంకరనారాయణ, కర్ణాటక కన్వీనర్ శ్రీనివాస్ ,రాము , బాలకృష్ణ,శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్ దూకుడుకు చతికిల్లపడ్డ కూటమి ప్రభుత్వం

**రైల్వే కోడూరు, అర్బన్, మార్చ్ 28, ప్రభాతవార్త.**



పట్టణంలోని వైయస్సార్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మాజీ శాసనసభ్యులు కొరుముట్ల శ్రీనివాసులు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిన్నటి రోజున రాష్ట్రవ్యాప్తంగా 50 స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల్లో ఏకంగా 39 స్థానాలు వైఎస్ఆర్సిపి కైవసం చేసుకోవడం శుభ పరిణామమని ఎన్నికల్లో దొడ్డిదారిన పదవులను చేజెక్కించుకునేందుకు కూటమి నేతలు చేసిన అన్ని రకాల ప్రయత్నాలు విఫలమయ్యాయన్నారు. చంద్రబాబు నాయుడు పతనం మొదలైందని వారి పైన తీవ్రస్థాయిలో మండిపడ్డ వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి రత్నమ్మ, సర్పంచ్ ఆర్ వి రమణ, హరికృష్ణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, మండల నాగేంద్ర, యానాద్ రెడ్డి, వెంకట్ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి, ఎంపీటీసీ బండారు మల్లికార్జున, గల్లా శ్రీను, దమ్ము రఘు, డీవీ రమణ, సిద్దయ్య, దుర్గయ్య, రెడ్డయ్య, కరీముల్లా సుబ్బారాయుడు, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు ఉగాది సంబరాలు

**బ్రహ్మంగారిమఠం మార్చి 28 ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని బ్రైట్ మైండ్ పాఠశాలలో ముందస్తు ఉగాది సంబరాలను నిర్వహించినట్లు బ్రైట్ మైండ్ స్కూల్ యాజమాన్యం తెలిపింది. ఈ సందర్భంగా ఉగాది విశిష్టతను గొప్పతనాన్ని పచ్చళ్ళు గురించి విద్యార్థిని విద్యార్థులకు చక్కగా వివరించారు. విద్యార్థిని విద్యార్థులు నృత్యాలు, పలు సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఉగాది సంబరాలకు అతిథులుగా వచ్చిన వీరారెడ్డి శ్రీనివాసాచారి, నరేష్ చేతుల మీదుగా ఆ బహుమతులను ఈరోజు పాఠశాల ప్రాంగణంలో తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థిని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో కరెస్పాండెంట్ ఆదినారాయణ, సుధీర్‌రెడ్డి ఉన్నారు.

## నిత్య పూజ స్వామి హుండి లెక్కింపు

**సిద్దవటం, మార్చి 28, ప్రభాతవార్త:**



మండలంలోని నిత్యపూజ ఆలయ హుండి లెక్కింపు శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఆలయ ఈవో శ్రీధర్ మాట్లాడుతూ ఫిబ్రవరి 27 నుంచి మార్చి 28 వరకు హుండీలను లెక్కించగా భక్తులు ఇచ్చిన కానుకలు రూ.72,470 ఆదాయం వచ్చిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ జనార్దన్, హెడ్ కానిస్టేబుల్ రమణ, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ సిబ్బంది, ఫీల్డ్ ఆఫీసర్ సురేంద్రబాబు, మెసెంజర్ సతీష్, జ్యోతి వెంకట సుబ్బారెడ్డి, ఆలయ సిబ్బంది చంద్ర, అర్చకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లవణ కణాలు తగ్గకుండా జాగ్రత్త వహించండి

**సిద్దవటం, మార్చి 28, ప్రభాతవార్త:**



ఎండాకాలం దృష్టిలో ఉంచుకొని గర్భవతులు, బాలింతలు, చిన్న పిల్లలు వయోవృద్ధులు జాగ్రత్త వహించాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు అన్నారు. మండల కేంద్రమైన సిద్దవటం ముదిరాజ్ కాలనీలో శుక్రవారం డ్రైడే, ఫ్రైడే సందర్భంగా ఆయన ఇంటి పరిసర ప్రాంతాలు శుభ్రంగా పెట్టుకోవాలని, మురికి నీరు నిల్వ ఉంటే లార్వా ఉత్పత్తి చెందిన విష జ్వరాలు సోకే ప్రమాదం ఉందని దోమల నివారణకై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. శరీరంలో ఉన్న లవణ కణాలు తగ్గకుండా మజ్జిగ, మంచినీరు తీసుకొని శరీరంలో ఉన్న లవణ కణాలు తగ్గకుండా జాగ్రత్త వహించాలని వడదెబ్బ నివారణకు ప్రతి ఒక్కరూ గొడుగు వాడి కుండలో ఉన్న మంచినీరు తాగాలన్నారు. ఈ కార్యక్రమంలో పి.కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ సూపర్‌వైజర్ మౌలాలి, ఆరోగ్య కార్యకర్తలు లక్ష్మమ్మ, శారద, ఆశా వర్కర్ ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీకి వారపు సంత వేలంపాట

**పీలేరు, కె.వి.పల్లె మార్చి 28 ప్రభాత వార్త:**



వేలంపాట నిర్వహిస్తున్న ఈఓపిఆర్‌డి

కె.వి.పల్లె మండలంలోని నూతన కాలువ గ్రామపంచాయతీకి వారపుసంత వేలం పాటు ద్వారా రూ 5.01 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఈ ఓ పి ఆర్ డి లతీఫ్ ఖాన్ తెలిపారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాల మంలో సర్పంచి వెంకటమ్మ అధ్యక్షతన ఏడాది కాలానికి వారపు సంత వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో దేవేంద్రరెడ్డి రూ 5లక్షల ఒక వెయ్యి రూపా యలు హెచ్చు పాట పాడి వారపు సంత దక్కించు కొన్నాడు. ఈ వేలం పాట ద్వారా పంచాయతీలోని అభివృద్ధి పనులు చేపట్టడం జరుగుతుందని ఇ.ఒ.పి.ఆర్.డి తెలిపారు. ఈ కార్య క్రమంలో పంచాయతి కార్యదర్శి వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువకుడు మృతి

**రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త**

రాజంపేట రైల్వేస్టేషన్ సమీపంలో శుక్రవారం రైలు కిందపడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు పుల్లంపేట మండలం బావికాడపల్లి చెందిన రామాంజనేయులు (29) గా గుర్తించారు. స్థానిక ఆర్ఎస్ రోడ్లో స్టూడియో పెట్టుకుని నడుపుతున్నాడు. మృతికి కారణాలు తెలియ రాలేదు. రైల్వే పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి మృత దేహాన్ని తరలించారు.

## దేవాలయాల ప్రసాదాలపై జిఎస్టి రద్దు

**సుండుపల్లి, మార్చి28, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వం హిందు దేవాలయాల్లో ప్రసాదాలపై జిఎస్టీని రద్దు చేయడం ఆనంద దయాకమని సుండుపల్లి మండల బిజెపి అధ్యక్షులు యస్. వి. రమణ గౌడ్అన్నారు. ఆయన మాట్లాడుతూ దేశంలోని హిందూ దేవాలయాల్లోని భక్తులకు అందజేసే ప్రసాదాలపై పూర్తి జీఎస్టీని ఎన్‌డిఏ ప్రభుత్వం రద్దు చేయడం చాలా ఆనందకరమని అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి సుండుపల్లి ప్రజానీకం తరపున కృతజ్ఞతలు తెలియజేసారు. హిందూ బంధువుల, స్వామీజీలు, గుడిలోని అర్చకులు, దేవి దేవత భక్తులు అందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలియజేసారు. జీఎస్టీ నిపూర్తిగా రద్దు చేయడం కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తూనే దేవాలయ కమిటీ సభ్యులు చాలా సంతోషం వ్యక్తం చేశారు.

## హత్య కేసులో నలుగురు నిందితులకు జీవిత ఖైదు

**మదనపల్లి క్రైమ్, మార్చి 28 ప్రభాతవార్త.**

పూల వెంకటాచలపతి హత్య కేసులో నలుగురు నిందితులకు మదనపల్లి రెండవ కోర్టు అదనపు జిల్లా న్యాయమూర్తి జీవిత ఖైదు, ఒక్కొక్కరికి 20 వేల రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు మదనపల్లి డి.ఎస్.పి కొండయ్య నాయుడు తెలిపారు. డీఎస్పీ కథనం మేరకు 2014లో పూల వెంకటాచలపతి హత్యకు గురయ్యాడు. తంబళ్లపల్లికి చెందిన ధనేశ్వర్‌రెడ్డి, రామిశెట్టి కిషోర్, అమర్నాథ్, మల్లికార్జున, మలికి సురేందర్‌రెడ్డి అలియాస్ సూరిలు పూల వెంకట తిరుపతిని హత్య చేశారు. దీంతో అప్పటి రెండో పట్టణ సీఐ గంగయ్య ఆరుగురుపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. హత్యకు ప్రధాన నిందితుడైన ధనేశ్వర్‌రెడ్డికి, హత్యకు గురైన వెంకటాచలపతికి మధ్య పాత కక్షలు ఉన్నాయి. ఎలాగైనా వెంకటాచలతని అడ్డు తొలగించుకోవాలని భావించిన ధనేశ్వర్ రెడ్డి, అతని అనుచరులు రామిశెట్టి కిషోర్, దాసారు గంగాధర్, నాగతాతాగారి మల్లికార్జున, మలిగి సురేంద్రరెడ్డి కలిసి వెంకటాచలపతిని హత్య చేశారు. కేసు విచారణ సమయంలోనే ప్రధాన నిందితుడైన ధనేశ్వర్‌రెడ్డి 2021లో హత్యకు గురికాగా, మరో నిందితుడు అమరనాథ్ 2017లో ముదివేడులో హత్యకు గురయ్యాడు. దీంతో మిగిలిన నలుగురు నిందితులకు న్యాయస్థానం జీవిత ఖైదు, జరిమానా విధించింది. ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన మదనపల్లి డీఎస్పీ డి.కొండయ్య నాయుడు, సీఐ కె.రామచంద్ర, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వి.జయ నారాయణరెడ్డి, కోర్టు లైజెన్ ఆఫీసర్ జి.సతీష్ కుమార్, కోర్ట్ హెడ్ కానిస్టేబుల్ పి.వి.బాలసుబ్రహ్మణ్యం లను అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు అభినందించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ నేరాలకు పాల్పడేవారికి తీర్పు గుణపాఠం కావాలన్నారు.

## వక్ఫ్ బోర్డు బిల్లుకు వ్యతిరేకంగా నిరసన

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 28, ప్రభాతవార్త:**



ముస్లింల హక్కులను కాలరాయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు దేశవ్యాప్తంగా చేపడుతున్నటువంటి నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ వక్ఫ్ సవరణ బిల్లు రాజ్యాంగ విరుద్ధం కనుక ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఎంపీల ద్వారా పార్లమెంటులో ఈ వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయించాలని ముస్లింల తరఫున మరియు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు తరఫున డిమాండ్ చేయడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, జమాఅతే ఇస్లామి హింద్ కడప జిల్లా అధ్యక్షులు హుస్సేన్ అహ్మద్, సభ్యులు రహమతుల్లా అల్లా బకాష్, వాజీద్, జాఫర్, రసూల్, ఇంతియాజ్, షరీఫ్‌లు పాల్గొన్నారు.

## కార్మికులకు అండగా వైఎస్ఆర్టియుసి

**కడప ఎడ్యుకేషన్,మార్చి 28, ప్రభాతవార్త:**



కార్మికులకు మెరుగైన ఆర్థిక, సామాజిక పరిస్థితులను కల్పించడం కోసం కృషి చేస్తూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడతామని వైఎస్ఆర్సిపి వైయస్సార్ జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, మేయర్ కె.సురేష్ బాబులు అన్నారు. వైఎస్ఆర్ టియుసి కడప నగర అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ టియుసి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం కడప వైసిపి కార్యాలయంలో జండా ఆవిష్కరణ, కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, వైసిపి జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్ రెడ్డి, ఎమ్మెల్సీ రామచంద్ర రెడ్డి జడ్పిటిసి నరేన్ రామానుజుల రెడ్డి, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి పాల్గొని ప్రసంగించారు. గత జగన్ పాలనలో ఆటో కార్మికులకు, ఇతర కార్మికులకు ఎంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ చైర్మన్ పులి సునీల్, వైసిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు టి.పి. వెంకటసుబ్బమ్మ, వైఎస్ఆర్టియుసి జిల్లా అధ్యక్షులు మల్లూరి జాషువా, నగర అధ్యక్షులు ఏ 1 నాగరాజు, కార్పొరేటర్లు, ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు, వైసిపి అనుబంధ విభాగం నాయకులు పాల్గొన్నారు.

## కారుణ్యజన్ముడు పుట్టపర్తి నారాయణాచార్యులు

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చ్ 28, ప్రభాతవార్త :**



శివతాండవం వంటి మహాకావ్యసృష్టి కోసమే జన్మించిన కారణజన్ముడని మహాకవి పుట్టపర్తి నారాయణాచార్యుల జయంతి సందర్భంగా పుట్టపర్తి సాహితీ పీఠం ప్రధాన కార్యదర్శి జింకా సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఆగష్టేశ్వర ఆలయంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టపర్తి వారు పూర్వజన్మ సుకృతం చేతనే బాల్యంలోనే భారత భాగవతాల గ్రంధాలను ఆపోసనబట్టి చందస్సు సైతం తెలియని చిన్న వయసులో 12వ ఏటనే పెనుగొండ కావ్యం రాశారని తర్వాత తన జీవిత కాలంలో 150 గ్రంధాలు రాసిన అపర మేధావి అని 14 భాషల్లో పాండిత్యం కలిగిన గొప్ప మహనీయులను కొనియాడారు. శివతాండవం ఇతరులు ఎవరు రాయటానికి వీలుకాని అని సాధ్యమైన కావ్యమని సంగీత సాహిత్య నృత్యం కూడిన కావ్యమని అటువంటి కావ్యాన్ని ఆంధ్రసరస్వతికి ఆభరణంగా ఆయన అందించాలని ప్రస్తుతించారు. ఈ కార్యక్రమంలో వేద పాఠశాల విద్యార్థులు అధ్యాపకుడు వెంకటేశ్వర శర్మ,మహేష్, ఉదయ్, పీఠం సహాయ కార్యదర్శి కొత్తపల్లి శీను, కాశీవరపు వెంకటసుబ్బయ్య, పల్లా రామారావు పాల్గొన్నారు.

## పరీక్ష పత్రాల లీకేజీ చేసిన వారిపై తీసుకోవాలి

### పిడియస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న

**ఎడ్యుకేషన్ మార్చి 28 ప్రభాతవార్త :**



పదో తరగతి గణిత పరీక్ష లీకేజీ ప్రశ్నాపత్రంపై ఇన్విజిలేటర్లు మరియు చీఫ్ డిపార్మెంట్లుగా వ్యవహరిస్తున్న కేవలం ప్రభుత్వ ఉపాధ్యాయులను సస్పెండ్ చేశారని బాధ్యులైన ప్రైవేట్ కరస్పాండెంట్‌ను తక్షణమే అరెస్టు చేసి విద్యాశాఖ అధికారులు మరియు ఎస్పీ వ్యక్తం చేసుకోవాలని పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న డిమాండ్ చేశారు. కమలాపురం వివేకానంద పాఠశాల చెందిన కరస్పాండెంట్ మాత్రమే ప్రత్యేక హస్తం ఉన్నట్లు పోలీసులు చెప్పారన్నారు. ఇంకా మిగులు వేంపల్లికు చెందిన చైతన్య, ఉషాకిరణ్ ప్రైవేట్ పాఠశాలలు చెందిన ప్రధాన సూత్రధారులైన కరస్పాండెంట్లు పోలీసులు ఎందుకు ఎఫ్ఐఆర్ కానీ అరెస్ట్ చేయలేదని విద్యాశాఖ అధికారులు ప్రధాన బాధ్యుడైన పాఠశాల విద్యాశాఖ పరిశీలన అధికారి మధుసూదన్ రావు పాఠశాల విద్యాశాఖ అధికారి ఆర్జెడి శ్యాముల్ ఏం చేస్తున్నట్లు అని విచారణ జరిపి ఉంటే వివరాలు బయట పెట్టాలని ప్రశ్నించారు. కావున ఇప్పటికైనా స్పందించాలన్నారు. ఈ కా ర్యక్రమంలో పిడిఎస్యు నగర నాయకులు మహేష్, విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# ఎన్నికల అధికారి అస్వస్థతకు గురి కావడంతో ఉపఎన్నిక వాయిదా

### కలెక్టర్ ఆదేశాలతో తేదీని ప్రకటిస్తాన్న అధికారులు



**ప్రొద్దుటూరు మార్చి 28 ప్రభాతవార్త**

ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయితీ ఉప సర్పంచ్ ఎన్నిక శుక్రవారం కూడా వాయిదా పడింది. మరికొద్ది సేపట్లో ఎన్నిక ప్రక్రియ పూర్తి అవుతుందన్న సమయంలో ఒత్తిడికి గురైన ఎన్నికల అధికారి రామాంజనేయ రెడ్డి అస్వస్థత గురై గుండె నొప్పి రావడంతో ఆయనను అధికారులు అంబులెన్స్లో ఆసుపత్రికి తరలించారు. దీంతో గోపవరం పంచాయితీ సెక్రటరీ ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు తదుపరి ఎన్నిక ఎప్పుడన్నది జిల్లా కలెక్టర్ తెలియజేస్తారని మీడియాకు వెల్లడించారు. గురువారం ఉప సర్పంచ్ ఎన్నిక వాయిదా పడిన తీరుతో పోలీస్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. మూడంచెల భద్రత ఏర్పాటు చేసిన నేపథ్యంలో అధికార, ప్రతిపక్ష పార్టీ నాయకులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేసి, సజావుగా జరిగేందుకు ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీకి చెందిన ఏడు మంది వార్డు సభ్యులను పోలీస్ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి వారి ఐడీల ఆధారంగా పంచాయతీ కార్యాలయంలోకి పంపారు. అలాగే ప్రత్యేక పోలీస్ బలగాల నడుమ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 13 మంది వార్డు మెంబర్లు పంచాయతీ కార్యాలయానికి చేరుకున్నారు. అక్కడ కూడా పోలీస్ అధికారులు వారిని పరిశీలించి పంచాయతీ కార్యాలయంలోకి పంపారు. మధ్యాహ్నం 12 గంటలు అవుతున్న పంచాయతీ కార్యాలయం నుంచి ఎలాంటి సమాచారం బయటకు రాలేదు. అయితే పంచాయతీ కార్యాలయం వద్దకు ఉన్నట్లుండి రెండు అంబులెన్సులు రావడం ఎన్నికల అధికారి రామాంజనేయులు రెడ్డి గుండెపోటు వచ్చిందని సిబ్బంది ఆయనను పిల్చుకొని వచ్చి పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉన్న అంబులెన్స్ లోకి ఎక్కించారు. అంబులెన్స్ లో ఎన్నికల అధికారిని ఆసుపత్రికి తరలించారు. వినేపద్యంలో గోపవరం పంచాయతీ పరిధిలోని పరిసర ప్రాంతాలలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు కట్టుదిట్ట పైన భద్రతను ఏర్పాటు చేసి ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో ఉప ఎన్నిక ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది.

# ఆర్అండ్ఏసి టెక్నీషియన్స్ సమస్యలను పరిష్కరిస్తాం

### ఎమ్మెల్యే మాధవరెడ్డి, టిడిపి నేత శ్రీనివాసులు రెడ్డి



**కడప కార్పొరేషన్, మార్చి 28 ప్రభాతవార్త:**

రిఫ్రిజిరేషన్ టెక్నిషన్ కార్మికుల సమస్యలపైన, వారు పడుతున్న ఇబ్బందుల గురించి అసెంబ్లీలో ప్రస్తావించడం జరిగిందని కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి గుర్తు చేశారు. శుక్రవారం కడపలో రవీంద్రనగర్లోని యూఎస్ కళ్యాణ మండపంలో రాక్వా ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ఇఫ్తార్ విందులో కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్ టెక్నీషియన్ వెల్ఫేర్ అసోసియేషన్ (రాక్వా) జిల్లా అధ్యక్షులు, రఘురామిరెడ్డి, కడప నగర అధ్యక్షుడు లెక్కల మురళీమోహన్ రెడ్డి లు పాల్గొని ప్రసంగించారు. ఆర్ అండ్ ఏసి టెక్నీషియన్స్ కు లేబర్ డిపార్ట్మెంట్ లోని భవన నిర్మాణ కార్మికుల దాంట్లో ప్రత్యేక విభాగం కోసం పాటుబడినట్లు చెప్పారు. రాక్వా అధ్యక్షులు మురళీమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఏడాదిలో కేవలం నాలుగు నెలలు మాత్రమే సీజన్ ఉంటుందని, మిగిలిన కాలంలో పనులు లేక ఆర్ అండ్ ఏసి టెక్నీషియన్స్ ఇబ్బందులు పడుతున్నారని బాధను వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా లక్ష మంది, కడపలో వెయ్యి మంది టెక్నీషియన్స్ ఉన్నారని వెల్లడించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డిని, టిడిపి పోలీటి బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి లను శాలువకప్పి ఘనంగా సన్మానించారు. జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాక్వా సెక్రటరీ అక్రమ్ రషీద్, ట్రెజరర్ సయ్యద్ మైనుద్దీన్, కమిటీ మెంబర్స్ అశ్విన్, ప్రభాకర్ రెడ్డి, షరీఫ్, రాఘవ, సుబ్బు, ఆరిఫ్, మునవర్, రహమతుల్లా, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రాక్వా సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభయారణ్యంలో నీరులేక అలమటిస్తున్న వన్యప్రాణులు





**మైదుకూరు, మార్చి 28, ప్రభాతవార్త:**

దేశంలో అతిపెద్ద అభయారణ్యం. కడప జిల్లా నల్లమల అడవులు. రోజు రోజుకు ఎండలు ముదురుతుండడంతో అడవుల్లో వన్యప్రాణాలు నీటి కోసం తల్లడిల్లు తున్నాయి. అరణ్యంలో ఎండల తీవ్రత పెరగడంతో మూగజీవాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. ఎండలు తీవ్రం కావడంతో గుక్కెడు నీటి కోసం అవి మైళ్ళ దూరం ప్రయాణం చేస్తున్నాయి. గొంతులోకి ఒక్క చుక్క నీరు కూడా దొరక్క వన్యప్రాణులు, పక్షులు గిలగిలా కొట్టుకుంటూ చనిపోతూ ఉంటాయి. అలా ప్రాణాలు కోల్పోయిన వన్యప్రాణులు చూడగానే మనసుకు ఎంతో బాధ కలుగుతుంది. అదే విధంగా త్రాగేందుకు నీరు లేక, ఆహారం దొరక్క ముగజీవాలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతూన్నాయి కొన్ని సార్లు ప్రాణాలను కూడా కోల్పోతూ ఉంటాయి. "నేస్తం సేవా సంస్థ" ఆధ్వర్యంలో మైదుకూరుపోరుమామిళ్ళ రహదారి నల్లమల అభయారణ్యం లోని ఎద్దడుగు కణం లో ఏర్పాటు చేసిన తొట్లను శుభ్రపరచి తొట్లకు నీరు నింపి ఆకలితో అలమటిస్తున్న వన్యప్రాణుల కోసం అరటిపళ్ళు, అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కర్నూలు యువభారత్ సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కీ. శే. రాగిమాన్ రమేష్ గారి జ్ఞాపకర్థం యువభారత్ సేవా సమితి కోశాధికారి శశిధర్ రెడ్డి ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో నేస్తం సేవా సంస్థ సభ్యులు కోగటం కొండారెడ్డి, ముడమాల చెన్నకేశవరెడ్డి, నాను బాల నరేంద్ర పాల్గొన్నారు.

### రాచమల్లు నిలకడ లేని విధానాల వలనే

# గోపవరం ఉప సర్పంచి ఎన్నిక వాయిదా



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి

**ప్రొద్దుటూరు, మార్చి 28, ప్రభాత వార్త :**

రాచమల్లు నిలకడ లేని విధానాల వలనే గోపవరం ఉప సర్పంచి ఎన్నిక రెండు సార్లు వాయిదా పడిందని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి విమర్శించారు. శుక్రవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో గోపవరం పంచాయతీ ఎన్నికల సమయంలో సర్పంచ్ ఎస్సీ అభ్యర్థి కి వెళ్లడంతో ఎన్నికలలో ఖర్చు పెట్టే నాయకుని కోసం ఉప సర్పంచి పదవిని ఇరువురు వ్యక్తులకు రెండున్నర సంవత్సరాల చొప్పున అందించేలా ఒడంబడిక కుదిర్చి, బీరం రాఘవేంద్ర రెడ్డి, కొండయ్య లతో ఖర్చు చేయించారని, తిరిగి రాఘవేంద్ర రెడ్డి తో కొంత డబ్బు తీసికొని అతనికి తొలి రెండున్నర సంవత్సరాలు ఇవ్వడం ఆనందమేనని, కానీ ప్రస్తుతం రెండున్నర సంవత్సరాలు కొండయ్య కోడలు రమాదేవికి ఇవ్వాల్సిన తరుణంలో మాట తప్పడం వలనే ఈ దుస్థితి దాపురించిందని వివరించారు. గురువారం ఎన్నిక సమయంలో మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వారి వార్డు మెంబర్లను తీసుకుని రావచ్చు కదా అని ప్రశ్నించారు. శుక్రవారం కూడా రమాదేవి న్యాయంగా తనకు రావాల్సిన ఉప సర్పంచి పదవి కోసమే పోరాడారని వివరించారు. గతంలో గోపవరం పంచాయతీ కార్యదర్శి గా గురు మోహన్ వున్న సమయంలో దోచుకొని పంచుకున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి అవినీతిని కప్పి పుచ్చుకొనేందుకే జిల్లా నాయకులను పిలిపించుకున్నారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి గురువారం అధికారులను పొగిడి, శుక్రవారం దుర్భాషలాడటం ఆయన రెండు నాలుకల ధోరణికి నిదర్శనమన్నారు. ఉప సర్పంచి ఎన్నిక కోసం క్యాంపు రాజకీయాలు చేసిన ఘనత రాచమల్లు దే అన్నారు. గతంలో గోపవరం పంచాయతీలో టిడిపి నాయకులను నామినేషన్ కూడా వేయకుండా చేసిన విషయం గుర్తు లేదా అన్నారు. రిటైర్డ్ ఎస్పై శంకర్ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి బాష జిగుప్సాకరమన్నారు. బిసి లను మోసం చేయడం సరి కాదన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, టిడిపి నాయకులు కొండయ్య, పగిడేల దస్తగిరి, వద్ది బాలుడు, గోపవరం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఆక్రమిత వాగుకు హద్దులు

**కాశినాయన, మార్చి 28 ప్రభాతవార్త**

ఆక్రమిత భూమిని స్వాధీనం చేసుకోవాలంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్డిఓ చంద్రమోహన్ స్పందించారు. ఈ మేరకు ఆయన మండలంలోని గొంటువారిపల్లె గ్రామములో 12 ఎకరాల వాగు పోరంబోకు భూమి ఆక్రమణ పై స్పందించి మండల తాసిల్ వెంకటసుబ్బయ్యకు హద్దులు నిర్ణయించాలని సూచించారు. తక్షణమే తహసిల్దారు వెంకటసుబ్బయ్య ఆక్రమణ వాగుకు హద్దులు నిర్ణయించి ఆక్రమిత భూమిని తొలగించి వారి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. ఆక్రమణ వాగును పరిశీలించి, ఎర్ర జండాలు పాతి హద్దులు నిర్ణయించారు. రెండురోజుల లో ఆక్రమిత భూమిని తొలగించి ప్రభుత్వ వాగును స్వాధీనం చేసుకుంటామని, ఆక్రమణ దారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో నాయబ్ రసూల్, సర్వేయర్ నవదీప్, వీఆర్ఏ లు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ గోవిందరెడ్డిని ఆహ్వానించిన బండి నరవ దేవాలయ కమిటీ సభ్యులు

**పోరుమామిళ్ల రూరల్, మార్చి 28ప్రభాతవార్త:**

పోరుమామిళ్ల పట్టణానికి సమీపంలోని ఏపూరి పేట రోడ్డులో గల బండి నరవ ప్రాంతంలో 108 శివలింగములతో ఏప్రిల్ నెల 13వ తేదీ ఆదివారం రోజున ప్రతిష్టాత్మకంగా నిర్మించ తలపెట్టిన శ్రీ నందీశ్వర స్వామి దేవాలయ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్సీ డిసి గోవిందరెడ్డి ని శుక్రవారం బండి నరవ దేవాలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ పోరుమామిళ్ల శాఖ అధ్యక్షులు ఫణి రావు స్వామి దేవాలయ కమిటీ గౌరవాధ్యక్షులు కల్లూరు రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నూనె శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు రుద్రవరం వెంకటేశ్వర్లు, సహ కార్యదర్శి సిద్దు రామ సుబ్బారెడ్డి, కమిటీ సభ్యులు కొప్పరపు గురు ప్రసాద్, కట్టమూరి శిరీష్, వరప్రసాద్ శ్రేష్ఠి, దమ్మనపల్లె బాలచంద్రుడు, గాజుల పల్లె రవీంద్రారెడ్డి ,బీరం సురేంద్రారెడ్డి రాంభూపాల్ రెడ్డి కె ఒకట్రాంరెడ్డి ,సెట్టెం చెన్నయ్య ,చాపాటి సాయి నారాయణరెడ్డి పాల్గొన్నారు.



డిసి గోవిందరెడ్డిని ఆహ్వానిస్తున్న నరవ దేవాలయ కమిటీ సభ్యులు

# విశ్వం కళాశాలలో ఎలక్ట్రో సర్చ్ 2కె25



విద్యార్థులకు జ్ఞాఫికలను అందజేస్తున్న దృశ్యం

**కురబలకోట, మార్చి 28 ప్రభాతవార్త :**

విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఎలక్రో సర్చ్ 2కె25 టెక్నికల్ ఫేస్టును ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమణారెడ్డి మాట్లాడుతూ ఇలాంటి టెక్నికల్ ఈవెంట్లు విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడుతాయని తెలిపారు. టెక్నికల్ పోస్టర్ ప్రెజెంటేషన్, ఎలక్ట్రో, టెక్నోజామ్ వంటి వివిధ పోటీలను విద్యార్థులకు నిర్వహించారు. ప్రతిభ కనపరచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వంతో పాటు ఆదిత్య, మిట్స్, ఎంజేఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల సృజనాత్మకత టెక్నికల్ నైపుణ్యాన్ని మెరుగుపరిచే ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు దోహదపడుతుందని హెచ్ఓడి డాక్టర్ బిడి.వెంకటరమణారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చౌడేశ్వరీ దేవి ఉత్సవాలను విజయవంతం చేయండి

### పోస్టర్లు ఆవిష్కరించిన ఆలయ కమిటీ సభ్యులు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం

**మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :**

పట్టణంలోని నీరుగట్టువారిపల్లె చౌడేశ్వరీ దేవి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. శుక్రవారం అమ్మవారి ఉత్సవాలకు సంబంధించి చౌడేశ్వరీ దేవి ఆలయంలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు పురాణం చంద్రశేఖర్ మాట్లాడుతూ శనివారం నుండి శ్రీ చౌడేశ్వరీ దేవి జ్యోతి ఉత్సవాలు అత్యంత వైభవంగా మంగళవారం వరకు జరుగుతాయన్నారు. అమ్మవారికి దీలు మోయట, అగ్ని గుండ ప్రవేశం, జ్యోతి ఉత్సవం, అమ్మవారి లైటింగ్ పుష్పపల్లకి ఊరేగింపు, ఉట్లు తిరుణాల శోభాయమానంగా కొనసాగుతాయన్నారు. ఉత్సవాలకు సంబంధించి ఎక్కడా శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా పటిష్ట బందోబస్తు నిర్వహిస్తామన్నారు. అమ్మవారి భక్తులు పాల్గొని జాతరను విజయవంతం చేయాలన్నారు. శ్రీచౌడేశ్వరీ దేవి దేవస్థానం, తొగటవీర క్షత్రియసంఘం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు వైభవంగా జరిగాయాన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బండి పవన్కుమార్, కోశాధికారి ఆర్.రత్నమయ్య, గౌరవ అధ్యక్షులు మోడెం వెంకటరమణ, ఆర్.నీలకంఠ, బండినాగరాజు, కెవి.నాగరాజు, లక్ష్మీనారాయణ, ఆర్కె.మోహన్, ఉప్పురామచంద్ర, వెంకటేష్ పాల్గొన్నారు.

# మునిగోపాల్క్రిష్ణకు డాక్టరేట్ ప్రదానం

**మదనపల్లె, మార్చి 28 ప్రభాతవార్త :**



అవార్డు అందుకొన్న మునిగోపాలక్రిష్ణ

రాష్ట్ర సీనియర్ సిటిజన్స్ వేల్ఫేర్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర సెక్రటరీ మునిగోపాల్క్రిష్ణకు డాక్టరేట్ ప్రధానం చేసినట్లు హైదరబాద్లోని బిర్లామందిర్ ఆడిటోరియంలో సీనియర్ సిటిజన్లకు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో విశిష్టసేవలకు గుర్తింపుగా ఢిల్లీ యూనివర్సిటి డాక్టరేట్ ప్రధానం చేసిందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు చేతుల మీదుగా జాతీయ అవార్డులు, రాష్ట్ర అవార్డులు అందుకొన్నారు. అవార్డు గ్రహీత సతీమణి ధనలక్ష్మితో పాటు మునిగోపాల్క్రిష్ణకు అవార్డు ప్రధానం చేయడం పట్ల పలువురు ఆయనను అభినందించారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న

### బీసీ సంక్షేమ సంఘం జాతీయ మహిళా అధ్యక్షురాలు

**రాయచోటి మార్చి 28 ప్రభాతవార్త**



అన్నమయ్య జిల్లా రాయచోటి లో తెలుగుదేశం ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మండిపల్లి రాంప్రసాద్రెడ్డి మరియు అన్నమయ్య జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ మరియు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ కార్యదర్శి మరియు ముస్లిం సోదరులతో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు దివిటి పద్మ యాదవ్ పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యదర్శుల నిరసన



**చాపాడు, మార్చి 28, ప్రభాత వార్త.**

స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణము నందు శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వీరపునాయుని పల్లె మండలంలోని గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇంటిపై జరిగిన పై దాడికి నిరసనగా ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి పై దాడులు ఖండించాలని, ప్రభుత్వ ఉద్యోగులకు భద్రత కల్పించాలని ఆందోళన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు శ్రీధర్, కే శ్రీనివాసులు రెడ్డి, ముల్లంగి సుధాకర్, చంద్రశేఖర్, సుబ్బరామాంజనమ్మ, జానకి రామ్, శ్రీనివాసులు, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గలమ్మకు ప్రత్యేక పూజలు

**రామసముద్రం మార్చి 28 ప్రభాతవార్త**

మండల కేంద్రం లోని బిసి కాలనీ లో వెలిసిన గ్రామదేవత దుర్గలమ్మకు శుక్రవారం రోజున అమ్మవారికి వేపాకు పొంగల్ నైవేద్యం సమర్పించి పలురకాల పుష్పలతో అలంకరణ,అభిషేకాలు అర్చనలు నిర్వహించిన ఆలయ పూజారి ఘనంగా నిర్వహించారు, దుర్గలమ్మకు పలురకాల పుష్పలు, నిమ్మకాయలు హారం, వేపాకు లతో అలంకరణ చేశారు ,.అలాగే వచ్చిన భక్తులకు మహామంగళహారతి ఇచ్చిభక్తులకు ఆలయ పూజారి అమ్మవారిని దర్శనభాగ్యం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# ఉగాది కవితలతో సన్మానం అందుకున్న జిల్లా కవులు



**రాజంపేట అర్బన్, మార్చి 29 ప్రభాతవార్త**

విశ్వావసు నామ సంవత్సర ఉగాదిని పురస్కరించుకుని నెల్లూరుకు చెందిన కేంద్ర ప్రభుత్వ ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం వారు నిర్వహించిన శతాధిక కవి సమ్మేళనంలో అన్నమయ్య జిల్లాకు చెందిన కవి పండితులు పాల్గొని కవితలు వినిపించి ఘన సన్మానం అందుకున్నారు. నెల్లూరు సమీపంలోని వెంకటాచలంలో ఏర్పాటైన ప్రాచీన తెలుగు విశిష్ట అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ పర్యవేక్షణలో శుక్రవారం శతాధిక కవి సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా రాజంపేటకు చెందిన తెలుగు పండితులు, కవి, రచయిత గంగనపల్లి వెంకటరమణ, చిత్రలేఖన ఉపాధ్యాయుడు, ప్రముఖ ఇంద్రజాలికుడు యూపీ రాయుడు, చిట్వేలుకు చెందిన ఉపాధ్యాయులు దొండ్ల వాగు శ్రీనివాస్, తాళ్లపాక గ్రామానికి చెందిన బాలరాజు జనార్ధన్ రాజు తమ కవితలను వినిపించారు. ఇందులో గంగనపల్లి వెంకటరమణ ఉగాది లక్ష్మికి స్వాగతం, శుభ స్వాగతం..అంటూ కవితా గానం చేశారు. ఓ మనిషీ.. ఇక మిగిలేదేముంది ? చెప్పేదేముంది ? అంటూ యూపీ రాయుడు గేయ కవిత, ఒక్క వాన పేరుతో చిట్వేలుకు చెందిన ఉపాధ్యాయులు దొండ్లవాగు శ్రీనివాస్, ఉగాది ఆకాంక్షలు పేరుతో బాలరాజు జనార్ధన్ రాజులు ఆలపించిన కవితలు ప్రేక్షకులను అలరించాయి. ఈ సందర్భంగా నిర్వాహకులు దుశాలువా ప్రశంసా పత్రం జ్ఞాపికలతో కవులను ఘనంగా సత్కరించారు.

# వివాదాస్పద భూమిని పరిశీలించిన సబ్ కలెక్టర్



**రామసముద్రం మార్చి 28ప్రభాతవార్త**

మండలం ఎర్రనేలపల్లె లోని వివాదాస్పద భూమిని సబ్ కలెక్టర్ మేఘ స్వరూఫ్ శుక్రవారం పరిశీలించారు. సర్వే నంబర్ 218/1సి లోని 2.75సెంట్ల ప్రభుత్వ భూమికి సంబంధించి గత ఆరునెలలుగా లక్ష్మమ్మ,పార్వతమ్మ ల మధ్య వివాదం నెలకొంది. ఇందుకు సంబంధించి లక్ష్మమ్మ జిల్లా కలెక్టర్ కు వినతి చేసుకున్నారు. ఇందులో భాగంగా మదనపల్లె సబ్ కలెక్టర్ మేఘ స్వరూప్ వివాదాస్పద భూమిని పరిశీలించారు. రామసముద్రం తహసీల్దార్ నిర్మాలదేవి , డివిజనల్. సర్వేయర్ దిలీప్ కుమార్ మండల సర్వేయర్ నాగరాజు, ఎస్సై రవికుమార్ సమక్షంలో భూమి సర్వే చేసి బాధిత మహిళ లక్ష్మమ్మకు భూమిని స్వాధీనం చేసారు. అయితే పార్వతమ్మ ఇందుకు అభ్యంతరం వ్యక్తం చేస్తూ గత కొన్ని ఏళ్లుగా ఈ భూమి తన అనుభవంలో ఉందని , ఈ భూమి లేకపోతే ఎలా బతకాలని సబ్ కలెక్టర్ కు మొరపెట్టుకున్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఈ భూమికి బదులుగా వేరొకచోట భూమి ఇస్తామని చెప్పారు. అనంతరం మండలంలోని కమ్మవారిపల్లి పంచాయతీలో జరుగుతున్న భూ రి సర్వేను సబ్ కలెక్టర్ పరిశీలించారు. అలాగే అరికెల పంచాయతీ చిట్టెం వారి పల్లెలో దారికి సంబంధించి గ్రామస్తుల మధ్య నెలకొన్న వివాదాస్పద భూమికి సంబంధించి స్థలాన్ని సబ్ కలెక్టర్ సందర్శించి,ఇరువర్గాలతో మాట్లాడి ఇద్దరికీ ఆమోద్యయోగ్యం అయ్యేలా సమస్యను సామరస్యంగా పరిష్కరిస్తామని తెలిపారు.

# గౌతమి మహిళా కళాశాలలో ప్రాంగణ ఎంపికలు



**ప్రొద్దుటూరు మార్చి 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థినులకు ప్రాంగణ ఎంపికలను నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. ఎంపికలకు బెంగళూరుకు చెందిన ప్రముఖ కంపెని డిఎంఎక్స్ టెక్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ వారు కళాశాల విద్యార్థినిలకు వివిధ రకాదైన ఆప్టిట్యూడ్, గ్రూప్ డిస్కషన్, మరియు టెక్నికల్ ఇంటర్వ్యూ వంటి పరీక్షలు నిర్వహించారు. ఇందులో సియస్సి విభాగానికి సంబంధించి ప్రవీణ, స్నేహ లత, రచన, అయేషా మరియు ఇసిఇ విభాగానికి చెందిన దివ్య ఎంపికైనట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థినులకు వార్షిక ఆదాయం 3.5 లక్షలు ఇవ్వనున్నట్లు కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ సురేంద్ర తెలిపారు. ఎంపికైన విద్యార్థినిలను కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ, డైరెక్టర్లు నాగూరు, రవీంద్రారెడ్డి, కో డైరెక్టర్ శైలూష, డిప్లొమా ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, వివిధ విభాగ అధిపతులు కొటేశ్వర రావు, అలీ, జాబీర్, విజయమ్మ మరియు అధ్యాపకులు అభినందించారు.

# యువ నాయకత్వ శిక్షణా కార్యక్రమం

**కాశినాయన, మార్చి 28, ప్రభాతవార్త**

ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 31 నుండి ఏప్రిల్ 5 వరకు వానప్రస్థ ఆశ్రమం భువనగిరి తెలంగాణ నందు యువ నాయకత్వ శిక్షణా శిబిరం ఉద్యోగ అవకాశాల శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగ టీచర్ బిఎస్ నారాయణరెడ్డి తెలిపారు. సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు తెలిపారు శిక్షణ తరగతులకు 18 నుండి 35 సంవత్సరముల యువతి యువకులకు సద్వినియోగం చేసుకోవాలన్నారు మీ ఇంటి వద్దనే ఉద్యోగ అవకాశాల శిబిరం ఏర్పాటు, ఆరోగ్య నిర్వహణ, దృష్టిని పదునుపెట్టడం, భావోద్వేగబుద్ధి, లక్ష్యసాధన, నాయకత్వ నైపుణ్యాలు, సమయ నిర్వహణ, అద్భుతమైన కమ్యూనికేషన్స్ నైపుణ్యాలు, బలహీనతలు మరియు బలాలను కనుగొనుట, ఉచిత గృహ పాలన శిక్షణ కార్యక్రమము వివిధ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు మీ భవిష్యత్తును మలుచుకునే సువర్ణ అవకాశాలు ఉచిత శిక్షణ పొందడానికి మరియు మీ కోసం ఉన్న ఉద్యోగ అవకాశాలను ఉపయోగించుకోవడానికి హాజరవ్వాలని ఆయన కోరారు వివరాలకు 91604 05397, 99890 98189 నెంబర్లను సంప్రదించాలన్నారు.



ఉమ్మడి కడపజిల్లా జడ్పీ ఛైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికైన బి.మఠం జడ్పీటీసీ రామగోవిందరెడ్డిని బద్వేలు మునిసిపాలిటీ వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు సుందర రామిరెడ్డి, రాష్ట్ర బూత్ కన్వీనర్ల ప్రధాన కార్యదర్శి యద్దారెడ్డి, అట్లూరు మండల అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి నాగేశ్వర రావు మాధవరెడ్డి శాలువా పుష్పగుచ్ఛంలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.